


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com




సంపుటి : 17 సంచిక : 191 | 19-08-2025 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## మత ప్రాతిపదికన రిజర్వేషన్లు

# ఇవ్వడం లేదు

- బిసి రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఇదో సాకు
- రాహుల్‌తో రాజకీయ వైరం ఉంటే తేల్చుకోండి
- బిసి రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు
- సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపనలో సీఎం

వివరాలు 2లో..



బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

- అర్ధరాత్రి రథానికి విద్యుత్ షాక్
- ఘటనాస్థలంలో ఐదుగురు..చికిత్స పొందుతూ ఒకరు మృతి
- ఘటనపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం
- 5లక్షల చొప్పన ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం
- ఘటనపై విచారం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు
- ఘటన దురదృష్టకమన్న కెటిఆర్, కవిత

వివరాలు 2లో..



రామంతాపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు విషాదం నింపింది. ఇందులో మొత్తం ఆరురుగు దుర్మరణం చెందారు. రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు.



# ఇదో చెత్త సర్కార్

## ప్రభుత్వంపై కెటిఆర్ ఆగ్రహం

హైదరాబాద్,



తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ–ఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండి పడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతు న్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇదొక 'చెత్త' సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరా బాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడు తున్నాయి. ఈ వర్షాకాలం సీజ నల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు– దవాఖానలు రోగులతో కిటకిటలాడుతు న్నాయి.' అని కేటీఆర్ పేర్కొన్నారు. 'బీఆర్ఎస్ హయాంలో వ ర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యా ధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లలో బిజీగా ఉన్నారు..!



పేజీ 2లో

# చేనేతలపై జిఎస్టీని ఎత్తేయండి

# రామంతాపూర్ ఘటన బాధాకరం..

రామంతాపూర్ సందర్శించిన విదుత్యశాఖ సిఎండి కేబుల్ వైర్ల వల్లే ప్రమాదం జరిగినట్లు అంచనా ప్రభుత్వంతో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ

పేజీ 2లో



2 లో..



# ఓబుళాపురం మైనింగ్ కేసు

## మరోమారు సబితకు హైకోర్టు నోటీసులు

2 లో..



# యూరియా కోటా కోసం కాంగ్రెస్ ఎంపిల ఆందోళన

## బిజెపికి 8మంది ఎంపిలున్నా లాభం లేదన్న మల్లు రవి

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

## అర్ధరాత్రి రథానికి విద్యుత్ షాక్

## ఘటనాస్థలంలో ఐదుగురు..చికిత్స పొందుతూ ఒకరు మృతి

## ఘటనపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

## 5లక్షల చొప్పన ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం

## ఘటనపై విచారం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు

## ఘటన దురదృష్టకమన్న కెటిఆర్, కవిత

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రామంతాపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు విషాదం నింపింది. ఇందులో మొత్తం ఆరురుగు దుర్మరణం చెందారు. రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేశారు. అనంతరం యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథం లాగుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు అక్కడిక్కకడే మృతిచెందగా.. నలుగురు తీవ్రగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో ఒకరు చికిత్స పొందుతూ మృతిం చెందారు. ఈ ఘటనతో రామంతపూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే తేరుకొని ప్రాథమిక చికిత్స చేపట్టి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఐదుగురు మృతిచెందినట్లు– వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మృతిచెందిన వారిలో కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), శ్రీకాంత్‌రెడ్డి(35), రుద్రవికాస్(39), రాజేంద్రరెడ్డి(45)తో పాటు– మరొకరు ఉన్నట్లు– గుర్తించారు. వారి మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ సైతం ఉన్నట్లు సమాచారం. రామంతాపూర్ ఘనటలో మృతిచెదిన బాధితులకు ప్రభుత్వం రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అయితే ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరో 100 మీటర్లలో శోభాయాత్ర ముగుస్తుందనగా ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నామని.. గాయపడిన వారి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరిగి ఈ ప్రమాదం జరిగినట్లు– అధికారులు చెబుతున్నారని అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తు నివేదిక వచ్చాక బాధ్యుతలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రేటర్ హైదరాబద్‌లో కేబుల్ వైర్లు, కరెంటు తీగలపై స్పెషల్ డ్రైవ్ కు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. నలుగురిలో చికిత్స పొందుతూ.. ఒక వ్యక్తి మృతిచెందినట్లు– వైద్యులు వెల్లడించారు. ఉప్పల్ రామంతపూర్ గోకులే నగర్లో జరిగిన దుర్ఘటన గురించి విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా జరిగిన ఊరేగింపులో విద్యుత్ షాక్‌తో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఈ విషాదంలో కృష్ణ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సురేష్ యాదవ్, రుద్ర వికాస్, రాజేంద్ర రెడ్డిలు మరణించడం హృదయ విదారకం ఘటన అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు– ప్రకటించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు– చెప్పుకొచ్చారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు– చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేటీ–ఆర్ సూచించారు. రామంతాపూర్ గోకులే నగర్లో వైభవంగా సాగుతోన్న శ్రీకృష్ణుడి శోభాయాత్రలో విద్యుత్ షాక్‌తో ఐదుగురు భక్తులు మృతి చెందడం అత్యంత విషాదకరమని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు– ఆమె ప్రకటించారు. ప్రమాదంపై ప్రభుత్వం దర్యాప్తు జరిపించి భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి కుటు–ంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. గాయపడిన నలుగురికి మెరుగైన చికిత్స అందించాలని కవిత సూచించారు.

# చేనేతలపై జిఎస్టీని ఎత్తేయండి

## జిఎస్టీతో కుదేలయిన చేనేత రంగం

## ప్రధాని మోడీకి మంత్రి తుమ్మల లేఖ

హైదరాబాద్,

: చేనేత ఉత్పత్తులపై వెంటనే జీఎస్టీ తొలగించాలని కోరుతూ ప్రధాని మోదీకి తెలంగాణ చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. జీఎస్టీ భారంతో చేనేత కుదేలయ్యిందన్నారు. చేనేతలను ఆదుకునేందుకుప్రోత్సహించాల్సి ఉందన్నారు. కేంద్ర హస్త కళలు, చేనేత మంత్రిత్వ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కూడా లేఖ పంపారు. రాష్ట్ర హస్తకళల పరిశ్రమకు ఊపిరిలాంటి చేనేత రంగం, చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జీఎస్టీతో ప్రస్తుతం ఆ రంగం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోందని ప్రధాని, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జీఎస్టీ వల్ల నష్టపోతున్న నేతన్నలు తమ సంప్రదాయ వృత్తిని వదిలి వలస వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది. సాధారణంగా ఖాదీ రంగం, చేనేత రంగం రెండూ సహజ సిద్ధమైన గ్రామీణ పరిశ్రమలుగా ఒకే విధంగా ఉన్నప్పటికీ.. ఖాదీ ఉత్పత్తులపై జీఎస్టీ మినహాయింపు ఉండగా, చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ కొనసాగించడం అన్యాయం. రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలు, ఉత్పత్తిదారుల సంఘాలు, కార్మికులు ఈ పన్నును వ్యతిరేకిస్తూ నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో చేనేత కార్మికుల ప్రయోజనాలు కాపాడటం తోపాటు– నిరంతరం ఉపాధి కల్పించేందుకు భారతీయ చేనేత కళా వారసత్వం భావితరాలకు అందించడానికి చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ మినహాయించే విధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పించే ఈ రంగం.. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులకు జీవనాధారమైందని పేర్కొన్నారు. అందం, నాణ్యత, సృజనాత్మకతకు అద్దం పట్టే పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, నారాయణపేట చీరలు, సిద్దిపేట గొల్లభామ చీరలు, వరంగల్ దర్రీస్, కరీంనగర్ డబుల్ క్లాత్ చెద్దర్లు, ఇతర చేనేత వస్త్రాలు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందాయి. వీటిలో ఆరు రకాల ఉత్పత్తులు జియోగ్రాఫికల్ ఇండికేషన్ కింద నమోదయ్యాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 23,046 మంది చేనేత కార్మికులు, 34,569 మంది అనుబంధ కార్మికులు ఈ రంగంలో పని చేస్తూ ఉపాధి పొందుతున్నారు. ముడి సరకుల ధరలు పెరగడం, పవర్‌లూమ్, మిల్ రంగాలు తక్కువ ఉత్పత్తి వ్యయంతో వస్త్రాలు తయారు చేయడంతో మార్కెట్లో చేనేత వస్త్రాలు తయారు చేసే నేత కార్మికులకు గిరాకీ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు–న్నారు. దీనికి తోడు 5 శాతం జీఎస్టీ విధించడం వల్ల చేనేత ఉత్పత్తుల ధరలు పెరిగి వినియోగం తగ్గిపోతుంది. కార్మికుల జీవనాధారం సంక్షోభంలో పడుతోంది.

## రామంతాపూర్ సందర్శించిన విదుత్యశాఖ సిఎండి

హైదరాబాద్,

రామంతాపూర్ విద్యుత్ షాక్ ఘటనపై విద్యుత్ శాఖ సీఎండీ ముషారఫ్ స్పందించారు. రామంతాపూర్ ఘటన బాధాకరం..కేబుల్ వైర్ల వల్లే ఈ ఘటన జరిగిందని ప్రాథమిక అంచనాకు వచ్చాం. ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తాం..డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్కతో చర్చించి మృతులకు, గాయాలైన వారికి నష్టపరిహారం విషయంపై చర్చిస్తాం అన్నారు. ఘటనాస్థలిని ఆయన సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. రామంతాపూర్ విద్యుత్ షాక్ తర్వాత..ఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించేందుకు వచ్చిన సీఎండీని స్థానికులు అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది..తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడినుంచి కదిలేది లేదని పట్టు–బట్టారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సోమవారం తెల్లవారు జామున జరిగిన శ్రీ కృష్ణాష్టమిసందర్భంగా గోఖలేనగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. రథానికి కట్టినజీపు పాడవడంతో స్థానికులు, భక్తులు రథాన్ని లాగుతూ ఊరేగింపు నిర్వహించారు. శోభాయాత్ర రథానికి తాగడంతో విద్యుత్ షాక్ తగిలింది.

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

## బిసి రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఇదో సాకు

## రాహుల్‌తో రాజకీయ వైరం ఉంటే తేల్చుకోండి

## బిసి రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపనలో సిఎం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్షయమని ఆయన పునరుద్ఘాటించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ– చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబాన్ని దేశానికి గొప్ప వరంగా అభివర్ణిస్తూ.. వారిచ్చే హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లు–గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర స్థాయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.







# ఓబుళాపురం మైనింగ్ కేసు

## మరోమారు సబితకు

## హైకోర్టు నోటీసులు

హైదరాబాద్,

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐఏఎస్ కృపానందానికి తెలంగాణ హైకోర్టు నోటీ–సులు జారీ చేసింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో వీరిద్దరిని నిర్దోషులుగా తేల్చుతూ నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది. ఈక్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ఉన్నత న్యాయస్థానం సబితా ఇంద్రారెడ్డి, కృపానందాన్ని ఆదేశించింది. విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు మే నెలలో తుది తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల పాటు– సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు– జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు రూ. 10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ. 2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు– అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. మరోవైపు ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు ఇటీ–వల బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు , ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది.

# యూరియా కోటా కోసం కాంగ్రెస్ ఎంపిల ఆందోళన

## బిజెపికి 8మంది ఎంపిలున్నా లాభం లేదన్న మల్లు రవి

న్యూఢిల్లీ,

రాష్ట్రానికి ఇవ్వాల్సిన 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇవ్వాలంటూ పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలందరు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం వెంటనే యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నిసార్లు కోరినప్పటికీ కేంద్రం జాప్యం చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. రైతులు ఇప్పటికే పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తున్నారని.. రాష్ట్ర సమస్యను లేవనెత్తాలనుకున్నప్పుడల్లా పార్లమెంట్ వరుసగా వాయిదా వేస్తూ వచ్చారని తెలిపారు. 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి రాష్ట్రం కోసం ఏం చేస్తున్నారని నిలదీశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం కేంద్ర ఎరువుల రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డా అపాయిం–టె–÷–మంట్ కోరినట్లు– వెల్లడించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఫెర్టిలైజర్స్ స్టాండింగ్ కమిటీ–లో యూరియా విడుదల చేయాలని కోరుతామని ఎంపీ మల్లు రవి అన్నారు. అపాయిం–టె–÷–మంట్ ఇవ్వకపోతే నడ్డా కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు సైతం కేంద్రమంత్రి నడ్డాకు ఇచ్చే లేఖను అందజేస్తామని పేర్కొన్నారు. రామగుండంలో ఫెర్టిలైజర్ కంపెనీ ఉంటే ఢిల్లీ నోయిడాలో కూర్చొని అధికారులు విధులు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ తెలిపారు.

# సిఇసిపై అభిసంశనకు కాంగ్రెస్ సమాయత్తం

## కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ ప్రకటన

**న్యూఢిల్లీ,**

ఓట్ల చోరీ జరిగిందని ఆరోపిస్తూ ఎన్నికల సంఘం లక్ష్యంగా విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తోన్న నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్‌పై అభిశంసనకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దానికి సంబంధించి నోటీసును తీసుకువచ్చేందుకు ప్రతిపక్ష సభ్యులు యోచన చేస్తున్నారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఆ వ్యవహారంపై తాము త్వరలో నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ మీడియాకు వెల్లడించారు. సీఈసీని తొలగించాలంటే పార్లమెంట్ ఉభయ సభల్లో మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం. అయితే ప్రతిపక్షాలకు పార్లమెంట్‌లో అంతమంది సభ్యులు లేరు. ఇలాంటి చర్యను బిజెపి కూడా అంగీకరించదు. ఓట్ల చోరీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆందోళన కార్యక్రమం మొదలుపెట్టిన నేపథ్యంలో జ్ఞానేశ్ కుమార్ ఆదివారం ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్‌సింగ్ సంధు, వివేక్‌జోషీతో కలిసి మీడియాతో మాట్లాడారు. రాహుల్ తదితరులు చేస్తున్న ఆరోపణలకు గట్టిగా కౌంటర్ ఇచ్చారు. తన ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ తగిన ఆధారాలనైనా సమర్పించాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వద్ద ఆధారాలు ఉంటే వారం రోజుల్లో ప్రమాణపత్రం రూపంలో సంతకంతో సమర్పించాలని అల్టిమేటం జారీ చేసారు. అలా చేయనిపక్షంలో ఆరోపణల్ని నిరాధారంగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. ఈసీ భుజాలపై తుపాకీ పెట్టి ఓటర్లను లక్ష్యంగా చేసుకొని రాజకీయాలు చేసేవారి ఆటలు సాగవని తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలోనే అభిశంసన వార్తలు వస్తున్నాయి. ఇదిలాఉంటే.. ఓటు– చోరీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టు–పట్టడంతో ఎంపీల నినాదాల మధ్యే లోక్‌సభ కొనసాగుతోంది. మరోవైపు, రాజ్యసభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఓటు చోరీకి దొరికిన నూతన ఆయుధంగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఈమేరకు తన వాట్సప్ ఛానల్‌లో పోస్టు పెట్టారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఓటేసిన వారిని ప్రస్తుత జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు.

# యూరియా కొరతపై కాంగ్రెస్ వాయిదా తీర్మానం

## కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

**న్యూఢిల్లీ,**

దేశవ్యాప్తంగా మరోమారు యూరియా కొరతల ఆందోళన కనిపిస్తోంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. రైతుల క్యూలో నిలబడి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. అయితే రాష్ట్రంలో గత కొన్ని నెలలుగా యూరియా కొరత తీవ్ర దుమారం రేపుతుంది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు వివక్షత చూపిస్తూ.. యూరియా ఇవ్వడం లేదని అధికార పార్టీ నేతలు ఆరోపిస్తుంటే.. అధికారంలో ఉన్న నేతలు యూరియాను బ్లాక్‌లో అమ్ముకున్నారని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నాయి. ఏది ఎలా పోయినా.. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నది వాస్తవం. అది రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యమో,



కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమో తెలియక రైతులు సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంటు–లో తెలంగాణ కాంగ్రెస్ ఏంపీలు వాయిదా తీర్మానం ఇచ్చారు. వాయిదా తీర్మాన ప్రతిపాదనను లోకసభ సెక్రటరీ జనరల్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పంపారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు తెలంగాణ రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు యూరియాను కేంద్రం కేటాయించిందని తెలిపారు. కానీ ఇప్పటి వరకు కేవలం 4.50 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా మాత్రమే సరఫరా చేసిందని చెప్పారు. ఆగస్టు 13వ తేదీ వరకు ఇంకా 6.60 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉందని చామల పేర్కొన్నారు. ఇందువల్ల రాష్ట్రంలో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కొరత ఏర్పడినట్లు– ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పంటలకు అవసరమైన యూరియా దొరకక రైతుల్లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నట్లు– ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరత ఏర్పడి రాష్ట్రంలో తీవ్ర గందరగోళ పరిస్థితులకు దారితీసినట్లు– వెల్లడించారు. జూన్‌లో రావాల్సిన నైరుతి రుతుపవణాలు ముందుగానే ఈ ఏడాది మే 26న రాష్ట్రానికి వచ్చాయని, దాని వల్ల పంటలు వేయడం మొదలుపెట్టిన రైతులకు సకాలంలో యూరియా అందకపోవడంతో ఆ ప్రభావం పంటలపై తీవ్రంగా పడుతోందని వివరించారు. రాష్ట్రంలో ఉత్పన్నమైన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని యూరియా కొరత అంశాన్ని లేవనెత్తేందుకు తనకు అనుమతి ఇవ్వాలని చామల కిరణ్ కుమార్ కోరారు. ఈ యూరియా కొరత రైతన్నల వర్షాకాల పంట కలలను చిదిమేయకముందే పరిష్కారం అవుతుందని ఆశిద్దాం.

# వర్షాలతో భారీగా నష్టపోయిన రైతులు

## రెండుసార్లు నాటుకున్నా తప్పని కష్టాలు

## ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్న అన్నదాతలు

**గుంటూరు,**

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో 1.50 లక్షల ఎకరాల్లో వరి పైర్లకు నష్టం వాటిల్లగా ఇందులో గుంటూరు జిల్లాలో 70 వేల ఎకరాల్లో పంట నీట మునిగింది. ఇప్పటి వరకు అధికారులు ఎటువంటి ఎన్యూమరేషన్ పక్రియ చేపట్టలేదు. పాలకులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రతి ఏటా పొలాలు ముంపునకు గురికావడం, రైతులు తీవ్ర నష్టాలపాలవడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో రైతులు పంటను కోల్పోయి ఎటూ పాలుపోని స్థితిలో ఉన్నారు. కృష్ణా పశ్చిమ డెల్టాలో ఈ ఏడాది అన్నదాతలకు ఆదిలోనే కష్టాలు ప్రారంభమయ్యాయి. వరిసాగు చేసిన రైతులు ఇప్పటి వరకు రెండుసార్లు వెదపద్ధతిలో విత్తనాలు చల్లగా ఒకసారి వర్షాభావం నష్టం వల్ల , రెండో విడత అతి భారీ వర్షాల కారణంగా పెట్టబుడులు దెబ్బతీశాయి. పంట ఎదుగుదల దశలో వైపరిరీత్యాల వల్ల ఎకరాకు ఒక్కో రైతు రూ.20 వేల వరకు నష్టపోయారు. ఈ నెల 12, 13 తేదీల్లో కురిసిన అతి భారీ వర్షం వల్ల జిల్లాలోని దాదాపు లక్ష ఎకరాల్లో వరి పొలాలు ముంపునకు గురయ్యాయి. ఇప్పటికే రెండుసార్లు నష్టపోయిన రైతులు మూడోసారి వెదపద్ధతిలో సాగుకు అవకాశాలు లేవని, ఇప్పుడు నాట్లు వేయాలన్నా నారు అందుబాటులో లేదని వాపోతున్నారు. నారుమడులు పోసి నారు తయారు కావాలన్న కనీసం 30 రోజులు సమయం పడుతుందని ఈ లోగా అదునుదాటిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కృష్ణా పశ్చిమ డెల్టాలో తొలి పంటగా వరి సాగు, రెండో పంటగా జొన్న, మొక్కజొన్న సాగు చేయడం ఆనవాయితీ.

# పార్లమెంట్‌లో ఎన్నికల సంస్కరణలపై చర్చించాలి !

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వ్యవహారం రచ్చ కొనసాగుతోంది. నిజంగానే ఇందులో లోపాలు ఉంటే పరిశీలించి, పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై ఉంది. అందుకు బీహార్ ఎన్నికల సంఘం వెంటనే కార్యాచరణకు దిగాల్సి ఉంది. ఎందుకంటే దేశంలో ఇన్నేళ్లయినా సమగ్ర ఓటు విధానం లేకుండా పోయింది. రాజకీయ నాయకులు ప్రమేయంతో మార్పులు, చేర్పులు చేయడం అలవాట య్యింది. వ్యవస్థీకృత లోపాలకు ఇన్నేళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీది ప్రధాన బాధ్యత. అలాగే దానిని కొనసాగిస్తున్న బిజెపిది కూడా. ఈ రెండు పార్టీల పాలనలో కేంద్ర ఎన్నికల సంఘం సర్వస్వతంత్రంగా పని చేయకుండా డమ్మీ పాత్రను పోషించేలా తయారయ్యింది. అలాగే గత పదేళ్లుగా అధికారం చెలాయిస్తున్న మోడీ కూడా ఎన్నికల సంఘాన్ని పటిష్టం చేయకుండా, మరింతగా దిగజారేలా చేస్తూ వచ్చారు. నిజానికి ఓటరు కార్డును పక్కాగా, పకడ్బందీగా రూపొందించడం పెద్ద పనికాదు. ఆధార్, పాన్ కార్డు తరహాలో పక్కాగా ఓటరు కార్డును రూపొందించవచ్చు. కానీ ఎన్నికల సంఘం ఈ తరహా ప్రయత్నాలు చేయడం లేదు. అలాగే ఎన్నికల సంఘం తీరుపై కారాలు మిరియాలు నూరుతున్న రాహుల్ ఎందుకు ఎన్నికల సంస్కరణల పై మాట్లాడడం లేదు. ఎందుకు నిజాయితీగా వ్యవహరించడం లేదు. ఎందుకు పార్లమెంటులో చర్చకు దిగడం లేదు. కేవలం బీహార్ విషయమే గాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై మాట్లాడడం ద్వారా, విపక్షనేతగా తన సత్తా చాటుకోవాలి. అలా కాకుండా బీహార్ జాబితాను ముందేసుకుని మాట్లాడితే, ఆ రాష్ట్ర ఎన్నికలు ముగిసాక సమస్య మళ్లీ మొదటికే వస్తుంది. ఎన్నికల జాబితాలో ఎప్పుడు పడితే అప్పుడు ఇష్టం వచ్చినట్లు మార్పులు చేయడం, ఒకే ఇంటినూ వందల సంఖ్యలో ఓట్లు ఉండడం, ఒకే ఇంట్లో ఉన్నవారికి వేర్వేరు పోలింగ్ బూతుల్లో ఓటు కల్పించడం చూస్తున్నాం. నిజానికి దొంగ ఓట్ల సమస్య కూడా ఉంది. దొంగ ఓట్లు వేస్తే ఉరిశిక్ష విధించాలి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు అర్హత కోల్పోయేలా చేయాలి. తెలంగానలో పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేల విషయంలో సుప్రీం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, ఈ విషయంలో రాహుల్ ఎందుకు మాట్లాడడం లేదో చెప్పాలి. అందుకే ఎన్నికల సంస్కరణలపై రాహుల్ ముందు మాట్లాడాలి. ప్రతిపక్షనేతగా బాధ్యత తీసుకోవాలి. మోడీ సర్కార్‌ను నిలదీయడం కాదు. దేశ భవిష్యత్ కోసం బాధ్యతగల ప్రతిపక్ష నేతగా మాట్లాడాలి. పటిష్టమైన ఎన్నికల విధానం అమలు కావాలంటే సంస్కరణలు రావాలి. ఇందులో ఉన్న లోటుపాట్లకు సంబంధించి అన్ని విషయాల్లో చర్చ జరగాలి. ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరిగేలా రాహుల్ బాధ్యత తీసుకోవాలి. ఈ పని ఇన్నేళ్లుగా ఎందుకు చేయడం లేదన్నది గమనించాలి. ఇకపోతే ఒక్క శేషన్ కాలంలోనే ఎన్నికల సంఘం గట్టిగా పనిచేసింది. బీహార్ జాబితా వ్యవహారపై సవాల్ చేసిన పిటిషన్లపై విచారణలో భాగంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం భారత ఎన్నికల సంఘం రెండు ముఖ్యమైన ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్ల జాబితాను, తీసివేతకు కారణాలతో సహా ప్రచురించాలని తెలిపింది. ఆధార్ కార్డును ఒక ధ్రువీకరణ పత్రంగా అంగీకరించాలని కూడా పేర్కొంది. 'సర్'ను సవాల్ చేసిన పిటిషన్లపై విచారణ ఇంకా కొనసాగు తోంది. అయితే 'సర్'కు సంబంధించి, న్యాయసమీక్ష పరిధిలోకి రాని, అంశాలు అనేకం ఉన్నాయి. ప్రత్యేక సమగ్ర సవరణ లాంటి కార్యక్రమాన్ని గతంలో ఎన్నడూ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా నిర్వహించలేదు. జననమరణాలు సహజం. చనిపోయిన వ్యక్తుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం సమర్ధనీయమే. డబుల్ ఓట్లు ఉన్నా, పలు



నియోజకవర్గాల్లో ఓటు ఉన్నా తొలగించాల్సిందే. అందుకు ప్రజలను కూడా బధ్యులు చేయాలి. అలాగే 18 సంవత్సరాల నిండిన యువతీ యువకుల పేర్లను ఓటర్ల జాబితాలో విధిగా చేర్చడం కూడా ముఖ్యమే. ఇకపోతే బీహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ తొలిదశను కేవలం 30 రోజులలో ఎందుకు పూర్తి చేశారన్న అనుమానాలు ఉన్నాయి. ప్రత్యేక సవరణలో 64 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితాను తొలగించినట్టు ఈసీఐ వెల్లడించింది. వీరిలో 22 లక్షల మంది 'మరణించి నట్టు', 7 లక్షల మంది పలు ప్రదేశాలలో ఓటర్లుగా నమోదు చేయించు కున్నారని, 36 లక్షల మంది బిహార్ నుంచి శాశ్వతంగా వలస పోయినవారు లేదా ఎటువంటి జాడ తెలియనివారు అని ఈసీఐ పేర్కొంది. నిజంగానే ఇది నిజమైతే సుప్రీం ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం వివరాలు ప్రకటించాలి. 36 లక్షల మంది బిహారీలు 'శాశ్వతంగా వేరే ప్రదేశాలకు వెళ్లిపోయారని' లేదా 'జాడ తెలియనివారు' అన్న నిర్ణయానికి ఎన్నికల సంఘం నిర్ణయించడానికి గల ఆధారాలు ఇవ్వాలి. కానీ ప్రస్తుత సవరణ తరవాత తాము ఓటు హక్కు కోల్పోతామేమోనని బిహార్‌లో లక్షలాది ఓటర్లు భయపడుతున్నారు. ఈ ఏడాది చివరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో తాము ఓటేసేందుకు లేకుండా పోయిందన్న భయంలో ఉన్నారు. నిజానికి ఇలాంటి చిన్నిచిన్న సమస్యలను కూడా పట్టించుకోకుండా ఎన్నికల సంఘం తన పనితీరును కొనసాగించడం సరికాదు. అందుకే ఎన్నికల సంఘం చట్టబద్ధమైన సంస్థగా వ్యవహరించడం లేదన్న విమర్శలు తరచూ వస్తున్నాయి. ఎవరికో ఒకరికి వత్తాసు పలికేందుకు ఎన్నికల సంఘం పనిచేయరాదు. జవాబుదారీ తనం ముఖ్యం. తాను రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థనని గుర్తించాల్సిందే. అలాగే తప్పులు జరిగినప్పుడు ఎన్నికలతో ప్రమేయమున్న ఓటర్లు, అభ్యర్థులు, రాజకీయ పార్టీలకు జవాబుదారీగా కూడా ఉండాలి. బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాజకీయ పార్టీలు ఆరోపణలు చేసి, పార్లమెంట్‌ను బహిష్క రించడం సరికాదు. కేవలం వాయిదా తీర్మానంలోనే చర్చించాలన్న మూర్ఖపు వాదనా సరికాదు. బీహార్‌తో పాటు మొత్తం ఎన్నికల సంస్కరణలపైనే పెద్ద చర్చ జరగాల్సి ఉంది. దీనికి రాహుల లేదా ఇండియా కూటమి నేతలు సిద్ధం కావాలి. పార్లమెంటులో చర్చించడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. వాటి ద్వారా చర్చకు వెళ్లాలి. పార్లమెంట్ బహిష్కరణలు, ర్యాలీలు, విమర్శలు, ధర్నాలు,పాదయాత్రలు వంటివన్నీ పాతపద్దతులు. ఇవన్నీ కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్దేశించినవి మాత్రమే. పార్లమెంటులో చర్చ ద్వారా రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. మోడీ ప్రభుత్వంతప్పిదాలు ఉంటే నిలదీయండి. అలాగే గతంలో తమ పాలనకాలంలో జరిగిన తప్పులంటే క్షమాపణలు కోరండి.

# పునరావాస కాలనీలో సమస్యల తిష్ట

## పట్టింపు లేని కూటమి ప్రభుత్వం

## సమస్యల పరిష్కారం పట్టని నేతలు

**ఏలూరు,**



పోలవరం ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన గిరిజనలు రోడ్డున పడ్డారు. గొప్పలు చెప్పుకుంటున్న నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు, గత సిఎం జగన్‌లు వారిని కనీసం పట్టించు కోలేదు. పునరావస సమస్యలు పరిష్కరించలేదు. తాజాగా కూటమి ప్రభుత్వం కూడా వారిగురించి ఆలోచించడం లేదు. దీంతో వారు నానాయాతన పడుతున్నారు. ఇప్టపికీ పునరావాస కాలనీలో కనీస సదుపాయాలు లేవు. తాగునీటి ట్యాంక్ నిర్మించినా కనెక్షన్ ఇవ్వకపోవడంతో కిలోమీటరు దూరం నుంచి తాగునీరు తెచ్చు కోవాల్సి వస్తోంది. డ్రెయిన్ల నిర్మాణం మధ్యలోనే వదిలేయడంతో మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. ఇల్లు నిర్మించి మూడేళ్లు కాకముందే స్లాబుల నుంచి వర్షపు నీరు లీకవుతోంది. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో దోమల బెడద తీవ్రంగా ఉంది. ఇటీవల ఓ యువకుడు జ్వరంతో చనిపోయాడు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులో లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు.రేషన్ కార్డు పాత గ్రామంలోనే ఉంది. 90 కిలోమీటర్లు వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోవాల్సి వస్తోంది. ఆటో ఖర్చులు మనిషికి రూ.300 అవుతున్నాయి. ఆధార్, ఓటర్ కార్డులు మా పాత గ్రామంలోనే ఉన్నాయి. శ్రీరామగిరి నుంచి ఇక్కడికి అర్ధాంతరంగా తరలించారు రోడ్లు లేవు. వీధిలైట్లు– వెలగడం లేదు. గర్భిణిని ఆటోలో ఆస్పత్రికి తీసుకువెళ్లాలన్నా అవస్థలు తప్పడం లేదు. మరుగుదొడ్లు తక్కువ ఎత్తులో నిర్మించారు. డోర్లు సొంత ఖర్చులతో ఏర్పాటు–చేసుకున్నాం. దొంగలభయం అధికంగా ఉంది. పునరావాస కాలనీకి ఆవాసం వచ్చినప్పటి నుంచి ఉపాధి లేదు. గతంలో సొంత గ్రామంలో కూలి పనికి వెళ్లే వాడిని. ఇప్పుడు ఈ గ్రామంలో ఆ అవకాశం లేక ఉపాధి కోసం భద్రాచలం వెళ్లాల్సి వస్తోంది. అంగన్‌వాడీ కేంద్రం, ప్రైమరీ స్కూలు లేవు. పిహెచ్‌సి లేదు. వర్షం వస్తే రోడ్లు సరిగా లేక ఎక్కడికీ వెళ్లే పరిస్థితి లేదు. పింఛను కోసం విఆర్.పురం మండలంలోని గొందూరుకు వెళ్లాల్సి వస్తోందని, రాకపోకలకు సుమారు రూ.500 ఖర్చవుతోంది. ఈ ప్రాంతంలోనే పింఛను ఇప్పించాలని కోరారు. మా ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదు. వాటర్ ట్యాంక్ కనెక్షన్ లేదు. కనీస సౌకర్యాలు లేకపోయినా తప్పనిసరై కాలనీలో బతుకీడుస్తున్నారు. నరసింగపేట కాలనీలో ఎవరిని పలకరించినా ఇవే దయనీయ పరిస్థితులు కనిపించాయి. ఈ కాలనీలో విఆర్ పురం మండలం ముంపు ప్రాంతాలైన కొల్లూరు, గొందూరు, శ్రీరామగిరి, కొటారి గుమ్ములకు చెందిన 289 కుటుంబాలకు ప్రభుత్వం ఇక్కడ పునరావాసం కల్పించింది. తాజాగా ఈ సమస్యలను ఆ కాలనీలో సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్ జాన్ బ్రిట్టాస్‌లతో కూడిన బృందం ఆదివారం పర్యటించిన సందర్భంగా కాలనీలోని సమస్యలను పలువురు విన్నవించారు. 'అని అదే కాలనీకి చెందిన కోండ్ల శ్రీదేవి ఏకరువు పెట్టారు. వారిని తమ వెంట తీసుకెళ్లి గృహాల దుస్థితిని చూపించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# సంబురాలు చేసుకోండి, కానీ..!

2025 ఆగస్టు 14న స్టాండర్డ్ అండ్ పూర్ (ఎస్ అండ్ పీ) గ్లోబల్ రేటింగ్స్ భారత సార్వభౌమాధికార క్రెడిట్ రేటింగ్‌ను 'బీబీబీ (మైనస్)' నుంచి 'బీబీబీ'కి పెంచింది. తద్వారా 18 ఏండ్ల సుదీర్ఘ కాలం తర్వాత ఇన్వెస్ట్‌మెంట్ గ్రేడ్‌లో అత్యల్ప స్థాయిలో ఉన్న రేటింగ్‌కు ముగింపు పలికినట్టు అయ్యింది. చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఈ రేటింగ్ సవరణ ఆర్థిక రంగంతోపాటు పాలకులకు ఆనందాన్ని కలిగించింది. అధికార పార్టీ నేతలు, మద్దతుదారులు ఈ అప్‌గ్రేడ్‌ను దేశ ఆర్థిక స్థిరత్వానికి నిదర్శనమని పేర్కొంటున్నారు. కానీ, అనుమానాస్పదమైన అంకెలు, సందేహాస్పదమైన డేటా, నెరవేరని సామాజిక-ఆర్థిక వాగ్దానాల నీడలో భారత ఆర్థిక వ్యవస్థలో మార్పులను గత కొన్నేండ్లుగా గమనిస్తున్న



నాలాంటి ఫైనాన్షియల్ జర్నలిస్టు, కార్పొరేట్ న్యాయవాదికి రేటింగ్ అప్‌గ్రేడ్‌పై ఆచితూచి స్పందించాల్సిన సందర్భం ఇది. భారత క్రెడిట్ రేటింగ్ అప్‌గ్రేడ్ అవ్వడం కేవలం ఒక సంకేతం కాదు. గ్లోబల్ ఇన్వెస్టర్లు, రుణదాతల్లో భారత పబ్లిక్ ఫైనాన్స్, క్రెడిట్ విశ్వసనీయత గణనీయంగా మెరుగుపడిందనడానికి నిదర్శనం. భారత కంపెనీలు ఇప్పుడు గ్లోబల్ మార్కెట్‌లో చౌకగా నిధులను పొందవచ్చు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) పెరిగే అవకాశం ఉంది. రూపాయి, సావరిన్ బాండ్ల విశ్వసనీయతను సంతరించుకుంటాయి. విదేశీ రుణ ఖర్చులు తగ్గుతాయి. మన ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలను విధించడంతో భారత్ వాణిజ్య రంగంలో సవాళ్లను ప్రస్తుతం ఎదుర్కొంటున్నది. ఈ నేపథ్యంలో బలమైన క్రెడిట్ రేటింగ్ ఉండటం ఎంతో కీలకం. ఎస్ అండ్ పీ తాజా రేటింగ్ అనేది బలమైన స్థూల ఆర్థిక మౌలిక అంశాలు, మెరుగైన ద్రవ్య విశ్వసనీయత, స్థిరమైన ఆర్థిక ఏకీకరణలపై ఆధారపడింది. భారత రుణ-జీడీపీ నిష్పత్తి ప్రస్తుతమున్న 83 శాతం నుంచి 2029 ఆర్థిక సంవత్సరం నాటికి 78 శాతానికి తగ్గుతుందని ఈ ఏజెన్సీ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం మాత్రం వచ్చే మూడేండ్ల సగటు జీడీపీ వృద్ధిరేటు 6.8 శాతం ఉండవచ్చని భావిస్తున్నది. కరోనా మహమ్మారి తర్వాత పునరుద్ధరణ, మౌలిక సదుపాయాలపై పెట్టుబడులతో ఈ వృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వం చెప్తున్నది. అయితే, ఈ వెలుగుజిలుగుల శీర్షికల నడుమ భారత ఆర్థిక పథం సంక్లిష్టంగా ఉన్నదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. 2014 నుంచి భారత ఆర్థిక వ్యవస్థలో మెరుగుదల కనిపిస్తున్నప్పటికీ, బీజేపీ పాలనలో అధికారిక డేటా రిపోర్టింగ్, విధాన ఫలితాలపై మొదటినుంచీ వివాదాలున్నాయి. స్వతంత్ర పరిశీలకులు, ఆర్థిక నిపుణులు డేటా సమగ్రతను ప్రశ్నిస్తూనే ఉన్నారు. ముఖ్యంగా భారత ఆర్థిక శాఖ మాజీ సలహాదారు అర్వింద్ సుబ్రమణియన్ అనేక ఆరోపణలు చేశారు. 2012 తర్వాత జీడీపీ వృద్ధి గణాంక విధానంలో సర్దుబాట్ల వల్ల 2-2.5 శాతం అధికంగా అంచనా వేశారని ఆయన అంటున్నారు. జీడీపీ సగటు వృద్ధిరేటు 7 శాతమని అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. కానీ, ఇతర అంచనాలు మాత్రం అది 5 శాతం ఉండొచ్చని సూచిస్తున్నాయి. ఇది విధానాలు, రాజకీయాలపై పర్యవసానాలను కలిగి ఉంటుంది. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని ప్రధాని మోదీ పదే పదే చెప్పే వాగ్దానం నేరవేరలేదు. లీక్ అయిన 2017-18 నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్‌వో) నివేదిక ప్రకారం దేశంలో నిరుద్యోగిత రేటు 6.1 శాతం. ఇది గత 45 ఏండ్లలో అత్యధికం. ఈ నివేదిక విడుదలను ఆలస్యం చేస్తూ, పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్)ను హైలైట్ చేయాలని ప్రభుత్వం చూసింది. కానీ, అర్బన్, యువతలో నిరుద్యోగంపై అంచనాలను చాలా తక్కువ చేసి చూపడం కొనసాగుతున్నదని విమర్శకులు అంటున్నారు. 2011-12 నుంచి 2018 మధ్యకాలంలో 1.5 కోట్ల మంది ఉద్యోగాలు కోల్పోయారు. నిరంతరం ఉద్యోగాల సృష్టి కోసం అత్యధిక డిమాండ్ ఉండే, అధిక జనాభా ఉన్న ఈ దేశంలో ఇది పెద్ద ఎదురుదెబ్బ. దేశంలో తయారీ రంగంలోని పరిశ్రమలను ప్రోత్సహించడానికి, ఎగుమతులను పెంచడానికి ఉద్దేశించిన ప్రత్యేక కార్యక్రమం 'మేక్ ఇన్ ఇండియా'. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినప్పటికీ, 2014లో జీడీపీలో 15 శాతం ఉన్న తయారీరంగం వాటా 2022 నాటికి 13 శాతానికి పడిపోయింది. అదే సమయంలో దీర్ఘకాల ఉద్యోగాల సృష్టి లేదా ఎగుమతుల్లో పురోగతి సాధించినట్టు స్పష్టమైన ఆధారాలు లేవు. అందుకు బదులుగా సేవల రంగం, అనధికారిక ఆర్థిక వ్యవస్థ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఇటీవలి సంక్షోభ సమయంలో ఈ బలహీనత బయటపడింది. దేశంలో పేదరికం 5 శాతానికి తగ్గిందని నీతిఆయోగ్ చెప్తున్నది. కానీ, వరల్డ్ బ్యాంక్, ఆక్స్‌ఫామ్ వంటి స్వతంత్ర సంస్థల అంచనాలు భిన్నంగా ఉన్నాయి. భారత్‌లో పేదరికం 1215 శాతానికి దగ్గరగా ఉండవచ్చని వరల్డ్ బ్యాంక్ అంచనా వేసింది. అయితే ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం.. భారతదేశంలోని అత్యంత ధనవంతులైన 1 శాతం మంది వద్ద జాతీయ సంపదలో 40 శాతం పోగుబడింది. ఇది 2014లో ఉన్న 22 శాతంతో పోలిస్తే చాలా ఎక్కువ. అసమానతలో గణనీయమైన పెరుగుదలను ఇది సూచిస్తున్నది. ప్రభుత్వం వాగ్దానం చేసినట్టుగా సంపద పెరుగుదల ఫలితాలు సామాన్యులకు చేరలేదు. భారత వృద్ధి దృశ్యం నుంచి అనేక వర్గాలు మినహాయించబడ్డాయి. ఎస్ అండ్ పీ రేటింగ్ అప్‌గ్రేడ్ అనేది భారత ఆర్థిక క్రమశిక్షణ, లోటు నియంత్రణ, ద్రవ్య విజ్ఞతపై ఆధారపడి ఉంది. మహమ్మారి అనంతరం ఉద్దీపనల వల్ల ఆర్థిక లోటు 2020-21లో ఉన్న 9.3 శాతం నుంచి 202526 నాటికి 4.4 శాతానికి తగ్గుతుందని అంచనా వేయబడింది. ద్రవ్య లోటు తగ్గింపు కోసం ప్రభుత్వం సులభమైన, సరళమైన విధానాన్ని ఎంచుకున్నది. మూలధన వ్యయాన్ని 201415లో 1.6 శాతం నుంచి 202526లో 3 శాతానికిపైగా పెంచింది. అదే సమయంలో సంక్షేమం, మౌలిక రంగంలో వయాన్ని బలోపేతం చేస్తున్నది. అయితే, శీర్షికల్లో మాత్రమే కనిపించే పురోగతి ఈ అంకెల గారడీని దాచిపెడుతుందని పరిశీలకులు విమర్శిస్తున్నారు. బడ్జెట్ వెలుపల రుణాలు, బడ్జెట్ పరిధికి మించిన సబ్సిడీలు, నామమాత్రపు జీడీపీ అంచనాలు.. వాస్తవ రుణాలు, లోటు స్థాయిలను మరుగునపరిచాయని చెప్పవచ్చు. 202425 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ఆదాయం 9.4 శాతం పెరిగినప్పటికీ, అందుకు తగ్గట్టుగా వసూళ్లు మాత్రం లక్ష్యాలను చేరుకోలేదు. దేశ స్థూల ప్రభుత్వ రుణాలు 2020లో జీడీపీలో 88 శాతం ఉండగా, ఇప్పుడు 82 శాతానికి తగ్గాయి. అయినప్పటికీ ఆందోళనకరమైన పరిస్థితి అని చెప్పక తప్పదు. ముఖ్యంగా సంక్షేమం, మౌలిక వసతుల విస్తరణ కోసం దేశీయ రుణాలపైనే ప్రభుత్వం ఎక్కువగా ఆధారపడుతున్నది. వడ్డీ వ్యయాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. ఆదాయం-జీడీపీ నిష్పత్తి అత్యల్పంగా ఉండటం భారతదేశం భవిష్యత్తులో ఆర్థికపరమైన ప్రమాదాలకు గురిచేస్తుంది. ప్రభుత్వ రంగంలో పెట్టుబడుల ఉపసంహరణ, డిజిటలైజేషన్, లేబర్ కోడ్‌లు వంటి సంస్కరణ ప్రయత్నాలు జరిగాయి. కానీ, నెమ్మదిగా అమలు చేయడం, బ్యూరోక్రాటిక్ ప్రతిబంధకాలు, మారుతున్న రాజకీయ పరిస్థితుల వల్ల కొన్నిసార్లు అడ్డంకులు ఎదురయ్యాయి. వృద్ధిని క్రమశిక్షణతో సమతుల్యం చేస్తూ ఆర్థిక బలోపేతానికి భారతదేశం కట్టుబడి ఉందని 2025-26 బడ్జెట్ స్పష్టం చేసింది. అయితే, దీన్ని కొనసాగించేందుకు ఆదాయ స్థాయిలు, ఉత్పాదకత వేగంగా వృద్ధి చెందాలి.

# గురుకులాలపై ఇంత దిగజారుడు విమర్శలా

**600 కోట్ల గుడ్ల అవినీతిపై**

**ఆధారాలు చూపగలరా**

**టెండర్ ప్రక్రియపూర్తి కాకుండానే**

**మాట్లాడితే ఎలా**

**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలపై**

**మండిపడ్డ అడ్లూరి**

**జగిత్యాల,**

గురుకులాలకు కోడిగుడ్ల సరఫరా చేసేందుకు జరిగిన టెండర్లలో రూ.600 కోట్ల అవినీతి జరిగిందంటూ బిఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మండిపడ్డారు. జగిత్యాల మెడికల్ కళాశాల అతిథి గృహంలో బుధవారం ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ..కోడిగుడ్ల సరఫరాకు సంబంధించి టెండర్ పక్రియ జరుగుతోందని, టెండర్ పక్రియలో ఉండగా రూ.600 కోట్ల అవినీతి ఎలా జరిగిందో స్పష్టం చేయాలని నిలదీశారు. ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తెలిసీ తెలియక మాట్లాడితే సహించేది లేదన్నారు. గురుకులాల కార్యదర్శిగా పనిచేసిన ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ తన పదవికి రాజీనామా చేసి బిఎస్‌పి నేతగా గురుకులాల విషయంలో, పరిపాలనలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై ఎన్ని విమర్శలు చేశారో గుర్తుచేసుకోవాలని హితవు పలికారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరోజైనా కెసిఆర్, మంత్రులు గురుకులాలకు వెళ్లి విద్యార్థుల కష్ట సుఖాలను తెలుసుకునే ప్రయత్నం చేశారా, వారితో కలిసి ఏనాడైనా భోజనం చేశారా అని నిలదీశారు. గురుకులాల్లో తరచూ ఫుడ్ పాయిజన్ ఎందుకు అవుతుందనే విషయంపై లోతుగా విచారణ చేపట్టి అల్యూమినియం పాత్రల వల్లే జరుగుతుందని గుర్తించామని అన్నారు. వాటి స్థానంలో రూ.7 కోట్లు- వెచ్చించి స్టీల్ వంట పాత్రలను అందించామని అన్నారు. గురుకులాలకు గత ప్రభుత్వం బకాయి పడ్డ రూ.400 కోట్లు- తమ ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. బకాయి లేనివి లేకుండా చేసేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి గురుకులాల బకాయిలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. జిఓ 17 గురించి పూర్తి అవగాహన లేని ప్రవీణ్‌కుమార్ అవినీతి జరిగిందంటూ మాట్లాడటం చూస్తే ఆశ్చర్యం వేస్తోందని అన్నారు. ఆయనతో మాట్లాడించిన వారు కూడా వాస్తవాలు తెలుసుకోవాలని చురకలంటించారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి,మైనారిటీ- విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యనందించాలనే గొప్ప సంకల్పంతో తమ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేసిందని అన్నారు. రూ.200 కోట్లతో 25 ఎకరాల స్థలంలో అన్ని హంగులతో కూడిన భవనాన్ని నిర్మించేందుకు -టె-ండర్ పక్రియ చేపడుతున్నట్లు- తెలిపారు. తమది సంక్షేమ ప్రభుత్వమని, సంక్షేమ శాఖ మంత్రిగా గురుకులాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు- పేర్కొన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల ఎంఎల్ఎ డాక్టర్ సంజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు గాజెంగి నందయ్య, ఒరుగల శ్రీనివాస్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# ఖజానా దొంగల పట్టివేత

**మొత్తం ఆరుగురిని పట్టుకున్నట్లు సమాచారం**

**హైదరాబాద్,**

చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీలో దొంగతన చేసిన దోపిడీ దొంగలను పోలీసులు పట్టు-కున్నట్లు- సమాచారం. పటాన్ చెరువు సర్వీసు రోడ్ వెళ్తున్న ముగ్గురు దొంగలను పట్టుకున్నారు. సంగారెడ్డి సమీపంలో మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఖజానా జ్యువెలరీ షాపులో అభరణాలను ఆరుగురు దొంగలు ఎత్తుకొని రెండు బైక్ లపై పారిపోతుండగా పోలీసులు పట్టు-కున్నారు. ముఖానికి మాస్కు, తలపై క్యాపు, చేతులకు గ్లౌజులు వేసుకొని వెళ్తుండగా పోలీసులు పట్టు-కున్నారు. దొంగతనం చేసిన బైక్ లనే దోపిడీకి వాడినట్లు-గా పోలీసులు గుర్తించారు. మంగళవారు పది గంటల సమయంలో చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీలో (ఔరశశిశ ఓ!÷బ్ద్గి÷గ్గ!÷సా) దొంగలు తుపాకులతో బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. తుపాకులతో సిబ్బందిని బెదిరించి బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే.

# బైక్‌ను తప్పించబోయి బోల్తాపడ్డ స్కూల్ బస్సు

**నాగర్ కర్నూల్,**

నాగర్ కర్నూల్ జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. ఓ బైక్ ను తప్పించబోయి స్కూల్ బస్సు బోల్తా పడింది. ఈ ఘటన గన్యాగుల గ్రామ శివారులో చోటు-చేసుకుంది. బుధవారం ఉదయం పెద్దకొత్తపల్లి ఆల్ సెంట్స్ మోడల్ స్కూల్ బస్సు విద్యార్థులను ఎక్కించుకుని తీసుకెళ్తుండగా.. ఎదురుగా వస్తున్న బైక్ ను తప్పించే క్రమంలో బస్సు అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ప్రమాద సమయంలో పొలంలో వారి నాట్లు- వేస్తున్న కూలీలు వెంటనే స్పందించి.. బస్సులో చిక్కుకున్న విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ఘటనలో పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలు కాగా.. మిగతా వారందరూ క్షేమంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాద సమయంలో బస్సులో దాదాపు 20 మంది విద్యార్థులు ఉన్నారు.

# భారీ వర్షాలకు కట్టలేరు చెక్‌డ్యామ్‌పై వరద ఉధృతి

**ఖమ్మం,**

జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. ఎర్రుపాలెం మండలం కట్టలేరు చెక్ డ్యాంపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. అదేవిధంగా మధిర- వైరా ప్రధాన రహదారిపై కృష్ణాపురం వద్ద పాలవాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. మరోవైపు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సరిహద్దుగా ఉన్న మధిర మండలం చిలుకూరు సమీపంలోని కూడలి వద్ద వైరా నది, కట్టలేరు కలిసే సంగమ ప్రాంతంలో వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. దీంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు

# నెక్లెస్ రోడ్డులో నేడు హర్ ఘర్ తిరంగా యాత్ర

**హైదరాబాద్,**

దేశ ప్రజల్లో జాతీయ భావాన్ని మరింత పెంచేందుకు బిజెపి చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా గురువారం నెక్లెస్ రోడ్డు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు- ఆ పార్టీ ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మూడు రోజులుగా దేశ వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని మనోహర్ రెడ్డి బుధవారం విలేఖరుల సమావేశంలో చెప్పారు. ఇదిలాఉండగా గురువారం ఉదయం 10.30 గంటలకు నెక్లెస్ రోడ్డు నుంచి ప్రారంభమయ్యే తిరంగా ర్యాలీలో పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఇతర ముఖ్య నాయకులూ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 4-0 లక్షల ఇండ్లపై త్రివర్ణ పతాకాలు ఎగుర వేసేందుకు ఏర్పాట్లు- చేశామని ఆయన చెప్పారు. కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలూ ఇందులో పాల్గొనాలని ఆయన కోరారు. ఇప్పటికే రెండు రోజులుగా తిరంగా ర్యాలీలు జరుగుతున్నాయని ఇందులో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటు-న్నారని ఆయన తెలిపారు. ప్రజలంతా ఐక్యంగా నిలబడి దేశ భక్తిని చాటాలని మనోహర్ రెడ్డి కోరారు. ప్రధాని నరేంద్ర మోడి పిలుపుతో ప్రజల మధ్య జాతీయ ఐక్యతను చాటే ఘనత దక్కిందన్నారు.

# పేలకు వైద్యం అందించాలన్నదే అమ్మ కోరిక

**అలా మొదలయ్యిందే బసవతారకం ఆస్పత్రి**

**అమరావతిలో ఆస్పత్రికి బాలయ్య శంకుస్థాపన**

**అమరావతి**

పేదవారికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వైద్యం అందించడం తన తల్లి కోరిక అని హిందూపురం ఎమ్మెల్యే, సినీనటుడు బాలకృష్ణ అన్నారు. అదే బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిగా సేవలందిస్తోందని ఆయన చెప్పారు. లాభాపేక్ష లేని ఈ ఆసుపత్రి.. దాతల సహకారంతో నడుస్తుందన్నారు. అమరావతిలో బసవతారం క్యాన్సర్ ఆసుపత్రికి 2019లో శంకుస్థాపన జరిగిందన్నారు. అప్పటి వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అంధకార పరిస్థితులు ఏర్పాడ్డాయన్నారు. దీంతో ఆసుపత్రి నిర్మాణ పనులు చేపట్టలేకపోయినట్లు- చెప్పారు. ప్రస్తుతం ఏపీలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు చేపట్టామన్నారు. వర్షం రూపంలో భగవంతుడు కూడా ఆశీస్సులు కురిపించాడని ఆనందం వ్యక్తంచేశారు. రాజధాని పరిధిలోని తుళ్లూరులో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి శంకుస్థాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ హాజరయ్యారు. తొలుత ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణకు ఆయన పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. అనంతరం బాలయ్యతో కలిసి పూజా కార్యక్రమంలో మోహనకృష్ణ పాల్గొన్నారు.

**గోల్కొండ కోటను సందర్శించిన సిఎస్**

# పంద్రాగస్ట్ ఏర్పాట్లపై సమీక్ష

**హైదరాబాద్,**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గోల్కొండ కోట్ ముస్తాబు అవుతోంది. ఓ వైపు వర్షాలు కురుస్తున్నా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈనెల 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగే గోల్కొండ కోటలో నేడు జరిగిన ఫుల్ డ్రెస్ రిహార్సల్స్‌నురాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు పరిశీలించారు. అధికారులతో కలసి ఆయన బుధవారం గోల్కొండకోటను సందర్శించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.

# కడెం జలాశయానికి భారీగా వరద

**నిర్మల్,**

జిల్లాలోని కడెం జలాశయానికి భారీగా వరద నీరు చేరుతోంది. అధికారులు అప్రమత్తమై రెండు గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 700 అడుగులు కాగా.. ప్రస్తుత నీటి మట్టం 695.300 అడుగులకు చేరింది. పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ఎగువన కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నీటి విడుదల మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు.

# దివ్యాంగుడి చోరీ యాత్రలు

**కదులుతున్న రైళ్లల్లో బ్యాగుల్లో చోరీ**

**అరెస్ట్ చేసిన నెల్లూరు రైల్వే పోలీసులు**

**నెల్లూరు,**

దివ్యాంగుడే..కానీ చేసేది మాత్రం దొంగతనం..రైళ్లలో నిద్రిస్తున్న ప్రయాణికులే అతడి టార్గెట్..రాత్రివేళ్లలో ఏసీ బోగీల్లోకి ప్రవేశించి తన చోరీకళ ప్రదర్శిస్తాడు. చాకచాక్యంగా బ్యాగుల్లోంచి విలువైన వస్తువులు మాయం చేస్తాడు. తెలుగు రాష్ట్రాల్లో కదులుతున్న రైళ్లలో లక్షల సొత్తు కాజేసిన కేటుగాడు. దివ్యాంగుడిగా టికెట్టు- తీసుకొని దర్జాగా చోరీలు చేస్తున్న అంతర్ రాష్ట్ర గజదొంగను బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. కదులుతున్న రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర గజదొంగను నెల్లూరు రైల్వే పోలీసులు పట్టుకున్నారు. రైల్వే డీఎస్పీ వివరాల ప్రకారం..నెల్లూరు, గూడూరు, కావలి సహా పలు రైల్వే స్టేషన్ల పరిధిలో జరిగిన రైలు దొంగతనాల కేసుల దర్యాప్తులో భాగంగా పోలీసులు జనశతాబ్ది ఎక్స్‌ప్రెస్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని ప్రశ్నించగా అతను పాత నేరస్తుడని, గతంలో హైదరాబాద్, విజయవాడ, కర్నూలు, నంద్యాల, తిరుపతి రైల్వే స్టేషన్లలో జరిగిన 10కి పైగా కేసుల్లో నిందితుడిగా ఉన్నట్టు- బయటపడింది. అతని దగ్గర నుంచి రెండు మొబైల్ ఫోన్లు, రెండు ల్యాప్‌టాప్‌లు, 143 గ్రాముల బంగారం మొత్తం సుమారు రూ. 12 లక్షల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. దివ్యాంగుడిగా రైల్వే టికెట్ తీసుకుని రాత్రి వేళల్లో ఏసీ బోగీల్లోకి ప్రవేశించి నిద్రలో ఉన్న ప్రయాణికుల బ్యాగులు, విలువైన వస్తువులను అపహరించడం ఈ దొంగస్టయిల్. అని డీఎస్పీ వెల్లడించారు.

# రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ ద్వారా చేపల ఉత్పత్తి

**దేశీయ మార్కెట్ బలోపేతం కోసం కృషి**

ఆక్వాకల్చర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తొలి భేటీలో అచ్చన్నాయుడు

అమరావతి,ఆగస్ట్13(ఆర్ఎన్ఎ): రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ ద్వారా రూ. 5 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి పెంపు లక్ష్యంగా ప్రణాళికలు రూపోదించినట్లు- మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. ఇది రాష్ట్ర మత్స్యరంగ అభివృద్ధి, సుస్థిరమైన అక్వాకల్చర్, రైతుల ఆదాయ పెంపు, దేశీయ మార్కెట్ బలోపేతం వంటి లక్ష్యాలకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. అలాగే.. రోయ్యల రైతులకు కూటమి ప్రభుత్వం నుండి సంపూర్ణ మద్దతు, ధరల స్థిరీకరణ ఉటు-ందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధ్యక్షతన బుధవారం సచివాలయంలో ఆక్వాకల్చర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ- తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు.


అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్




## ఆసియా కప్‌లో గిల్‌కు నో ఛాన్స్?!

2025 ఆసియా కప్?కు సమయం దగ్గరపడుతోంది. సెప్టెంబర్ 9న ఈ టోర్నీ ప్రారంభమై, 28న ఫైనల్?తో ముగుస్తుంది. ఈ టోర్నీకి యూఏఈ వేదిక కానుంది. ఈ నేపథ్యంలో టీమ్ఇండియా జట్టు ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అటు సెలక్టర్లకు సైతం జట్టు ఎంపిక సవాల్?గా మారనుంది. దీంతో జట్టు ఎలా ఉండనుంది? ఎవరెవరు చోటు దక్కించుకోనున్నారు? అవేవి ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఆగస్టు 19 లేదా 20వ తేదీల్లో ఆసియా కప్?కు టీమ్ఇండియా జట్టును ప్రకటించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌కు ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్?లో చోటు దక్కకపోవచ్చని క్రీడా వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. ఇటీవల ముగిసిన అండర్సన్- తెందుల్కర్ సిరీస్?లో ఇంగ్లాండ్?పై గిల్ అద్భుతంగా రాణించాడు. ఈ సిరీస్?లో అతడే టాప్ స్కోరర్. నాలుగు సెంచరీలు సహా 754 పరుగులు చేశాడు. అటు రోహిత్ రిటైర్మెంట్ తర్వాత కెప్టెన్? నియమితుడైన గిల్, సారథిగానూ ఆకట్టుకున్నాడు. అలా బ్యాటర్?గా, కెప్టెన్?గా రాణించినా గిల్?కు ఆసియాకప్‌లో మాత్రం ఆడే అవకాశం దక్కకపోవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం టీమ్ఇండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్. అతడి సారథ్యంలో గత కొన్ని సిరీస్?ల్లో టీమ్ఇండియా రాణిస్తోంది. అందుకే టీ20 జట్టులో ప్రయోగాలు చేయడానికి



బీసీసీఐ సెలెక్టర్లు మొగ్గు చూపడం లేదట. టీ20ల్లో అభిషేక్ శర్మ, సంజు శాంసన్ రాణిస్తున్నారు. ఈ జోడీ అద్భుత ఆరంభాలు అందిస్తుంది.అందుకే ఓపెనింగ్ జోడీని సెలెక్టర్లు మార్చే సాహసం చేయడం లేదని తెలుస్తోంది. మిడిలార్డర్ కూడా పటిష్ఠంగానే ఉంది. సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, రింకు సింగ్? ఉన్నారు. దీంతో మిడిలార్డర్?లో కూడా పోటీ తీవ్రంగా ఉంది. అందుకే శుభ్‌మన్ గిల్ పేరును ఆసియా కప్? జట్టుకు పరిశీలించకపోవచ్చు! గిల్?తోపాటు యశస్వీ జైస్వాల్‌కు కూడా మొండి చెయ్యి ఎదురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అతడిని ప్రస్తుతం రెడ్ బాల్ క్రికెట్ మీద ఎక్కువ దృష్టి పెట్టమని సెలెక్టర్లు సూచించినట్లు ప్రచారం సాగుతోంది. అలాగే శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్‌కు కూడా ఈ ఆసియా కప్? జట్టులో స్థానం దక్కకపోవచ్చు. కానీ ఈ జట్టు కూర్పుపై క్లారిటీ రావాలంటే కొన్ని రోజులు ఆగాల్సిందే!ఈ టోర్నీలో భారత్ తొలి మ్యాచ్?లో సెప్టెంబర్ 10న ఆతిథ్య యూఏఈతో తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్?తోనే భారత్ జర్నీ ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్?కు దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికకానుంది. తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో హై వోల్టేజ్ మ్యాచ్ ఉంది. ఇక సెప్టెంబర్ 19న అబుదాబిలోని షేక్ జాయెద్



క్రికెట్ స్టేడియంలో ఒమన్‌తో మూడో మ్యాచ్ ఆడనుంది టీమ్ఇండియా. 2026 టీ20 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఆసియా కప్‌ను పొట్టి ఫార్మాట్‌లోనే నిర్వహించాలని ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్ణయించింది. 2023లో వన్డే ఫార్మాట్?లో జరిగిన ఈ టోర్నీ ఈసారి టీ20 ఫార్మాట్లో అలరించనుంది. దీంతో స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇందులో ఆడే ఛాన్స్ లేదు.

## చెన్నై సూపర్ కింగ్స్ పై అశ్విన్ ఆరోపణలు

స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చేసిన ఆరోపణలను 'అసత్యం' అని చెన్నై సూపర్ కింగ్స్ కొట్టిపారేసింది. %ఖూా% 2025లో డెవాల్డ్ బ్రెవిస్‌ను సంతకం చేయడానికి %జూఖ% ఫ్రాంచైజీ సీక్రెట్‌గా ఎక్కువ డబ్బులు ఇచ్చిందని అశ్విన్ సంచలన ఆరోపణలు చేశాడు. వాస్తవానికి, చెన్నై జట్టుకు గుర్జపనీత్ సింగ్ స్థానంలో ప్లేయర్ కావాలి, అతని స్థానంలో గత




సీజన్‌లో డెవాల్డ్ బ్రెవిస్ ను సీఎస్కే తీసుకుంది. చాలా జట్లు ఈ యువ దక్షిణాఫ్రికా బ్యాటర్‌ను తమ ఫ్రాంచైజీలో చేర్చుకోవాలని కోరుకున్నాయి. కానీ చెన్నై సూపర్ కింగ్స్ ఎక్కువ డబ్బులు ఆఫర్ చేసి సఫారీ బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్‌ను తమ ఫ్రాంచైజీలో చేర్చుకుందని అశ్విన్ ఆరోపించాడు. దీనిని సోషల్ మీడియాలో 'మోసపూరిత ఒప్పందం' అని కూడా పేర్కొన్నాడు. అశ్విన్ చేసిన ఆరోపణలను తప్పు అని చెన్నై సూపర్ కింగ్స్ సోషల్ మీడియా పోస్ట్ ద్వారా తేల్చింది. %శ%లో పోస్ట్ చేస్తూ, %జూఖ% ఫ్రాంచైజీ ఇలా రాసుకొచ్చింది. "డెవాల్డ్ బ్రెవిస్ %ఖూా% ప్లేయర్ రెగ్యులేషన్స్ 2025-2027, క్లాజ్ 6.6 ప్రకారం రీప్లేస్‌మెంట్ ప్లేయర్‌గా అగ్రిమెంట్ చేసుకున్నాడు. దాంతో బ్రెవిస్‌ను నిబంధనలను అనుసరించి సంతకం చేశారని ఫ్రాంచైజీ నిర్ధారించింది." 2025లో జట్టు డెవాల్డ్ బ్రెవిస్‌ను 2.2 కోట్ల రూపాయలకు తమ జట్టులో చేర్చుకుంది. గుర్జపనీత్ సింగ్‌ను వేలంలో కొనుగోలు చేసిన మొత్తం సైతం ఇదే. %ఖూా%లో రీప్లేస్‌మెంట్ నిబంధనల ప్రకారం, గాయపడిన ఆటగాడికి బదులుగా వేలంలో కొనుగోలు చేసిన దానికంటే ఎక్కువ మొత్తం ఏ ప్లేయర్‌కు ఇవ్వకూడదు. అదే సమయంలో, ఒక ఆటగాడిని సీజన్ మధ్యలో రీప్లేస్‌మెంట్‌గా తీసుకువచ్చినా, జట్టు మిగిలిన మ్యాచ్‌ల ప్రకారం ఆటగాడికి లభించే మొత్తంలో కోత విధించనున్నారని తెలిసిందే. తన యూట్యూబ్ ఛానెల్‌లో రవిచంద్రన్ అశ్విన్ మాట్లాడుతూ, " %ఖూా% 2025 రెండవ భాగం చాలా బాగుంది. డెవాల్డ్ బ్రెవిస్ కోసం 2-3 జట్లు ప్రయత్నించాయి. కానీ వారు ఎక్కువ డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా లేరు. దాంతో రంగంలోకి దిగిన %జూఖ% బ్రెవిస్‌తో సంతకం చేసుకుంది. బ్రెవిస్ డిమాండ్ ఏమిటంటే, 'నేను ఇప్పుడు జట్టులో చేరి బాగా ఆడుతున్నాను, కాబట్టి నాకు మరింత డిమాండ్




పెరిగింది. అందువల్ల, నాకు డిమాండ్ తగ్గట్లుగా డబ్బు ఇవ్వాలి.' అని కోరాడు. యువ ఆటగాడితో బేరసారాలు చేసిన మాజీ ఛాంపియన్ సీఎస్కే డేవాల్డ్ బ్రెవిస్‌ను తమ ఫ్రాంచైజీలో చేర్చుకోవడంలో విజయం సాధించింది. దాని ఫలితంగా %జూఖ% జట్టు బ్రెవిస్ రూపంలో ఒక బెస్ట్ ప్లేయర్‌ను పొందింది. కానీ రూల్స్ విరుద్ధంగా అతడికి రీప్లేస్‌మెంట్ అయిన ఆటగాడికి ఇచ్చే దాని కంటే సీఎస్కే ఎక్కువ చెల్లించి రూల్స్ బ్రేక్ చేసింది. బెస్ట్ ప్లేయర్‌ను సైతం దక్కించుకోవడంలో సఫలమైందని' అశ్విన్ పేర్కొన్నాడు. అయితే అశ్విన్ నిరాధార ఆరోపణలు చేశాడని సీఎస్కే మేనేజ్‌మెంట్ ఘాటుగా స్పందించింది.

## 10 ఫోర్లు, 4 సిక్సర్లతో విధ్వంసం

కరేబియన్ గడ్డపై పాకిస్తాన్ బౌలర్లను ఉతికి ఆరేశాడు ఓ ఆస్ట్రేలియా వికెట్ కీపర్, బ్యాటర్. అదిరిపోయే హాఫ్ సెంచరీ చేయడమే కాదు.. తన జట్టుకు అద్భుతమైన విజయాన్ని అందించాడు. ఈ ఆటగాడు వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్‌తో కలిసి సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పడమే కాదు.. ఇంకా 16 బంతులు మిగిలి ఉండగానే టోర్నమెంట్‌లో తన జట్టుకు తొలి విజయాన్ని అందించాడు. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్లు సీపీఎల్ 2025లో రెండో మ్యాచ్‌ను కేవలం 59 బంతుల్లో 114 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నారు. ఈ సమయంలో ఆస్ట్రేలియా వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ బెన్ మెక్‌డెర్మాట్ 10 ఫోర్లు, 4 సిక్సర్లతో అద్భుతమైన అర్ధ సెంచరీ సాధించాడు. వెస్టిండీస్ కెప్టెన్ కూడా అజేయంగా అర్ధ సెంచరీ సాధించడం విశేషం. రెండవ మ్యాచ్ సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్, గయానా అమెజాన్ వారియర్స్ మధ్య



జరిగింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. ఆండ్రీ ఫ్లెచర్ జట్టు తరపున అద్భుతంగా బ్యాటింగ్ చేసి 41 బంతుల్లో 60 పరుగులు చేశాడు. ఫ్లెచర్ తన ఇన్నింగ్స్‌లో ఒక ఫోర్, ఐదు సిక్సర్లు బాదాడు. అతడితో పాటు యువ ఆటగాడు జైద్ గల్లీ 24 పరుగులు సాధించాడు. అమెజాన్ వారియర్స్ తరపున ఆల్ రౌండర్ డ్వేన్ ప్రిటోరియస్ నాలుగు ఓవర్లలో 43 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టగా.. ఇమ్రాన్ తాహిర్ రెండు వికెట్లు తీశాడు. బెన్ మెక్‌డెర్మాట్ ఈ 153 పరుగుల లక్ష్యాన్ని అత్యంత ఈజీగా కానిచ్చేశాడు. ఐదు వికెట్ల తేడాతో తన జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అమెజాన్ వారియర్స్ తొలి వికెట్‌ను ముందుగానే కోల్పోయింది. కానీ ఆ తర్వాత బెన్ మెక్‌డెర్మాట్, షాయ్ హోప్‌తో కలిసి రెండో వికెట్‌కు 114 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ భాగస్వామ్యంలో మెక్‌డెర్మాట్ 39 బంతుల్లో 75 పరుగులు చేసి భీకర ఇన్నింగ్స్ ఆడాడు. తన ఇన్నింగ్స్‌లో అమెజాన్ వారియర్స్ బౌలర్లలో ఎవరినీ వదిలిపెట్టలేదు. అలాగే ఈ ఇన్నింగ్స్‌లో డాషింగ్ బ్యాట్స్‌మెన్.. పాకిస్తాన్‌కు చెందిన అబ్బాస్ అఫ్రిది వేసిన ఒకే ఓవర్‌లో 21 పరుగులు చేశాడు. దీనితో పాటు అతడు నసీమ్ షాను బౌండరీలతో వెల్‌కమ్ చెప్పాడు. బెన్ మెక్‌డెర్మాట్ మాత్రమే కాదు.. షాయ్ హోప్ 56 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడాడు. అతడు తన ఇన్నింగ్స్‌లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లు బాదాడు. మెక్‌డెర్మాట్ వికెట్ పడిన తర్వాత కూడా.. ఓ ఎండ్‌లో హోప్ వేగంగా పరుగులు రాబట్టాడు. తన జట్టును 16 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందించాడు. ఆపై ఆల్ రౌండర్ మొయిన్ అలీ 19 పరుగులు చేసి అవుటయ్యాడు. సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్ బౌలర్లు పూర్తిగా విఫలమయ్యారు. ఆ జట్టు తరపున అబ్బాస్ అఫ్రిది రెండు ఓవర్లలో 24 పరుగులకు రెండు వికెట్లు పడగొట్టగా.. నసీమ్ షా, ఫజల్హాక్ ఫరూఖీ, వకార్ సలాంఖేల్ చెరో వికెట్ తీశారు. ప్రారంభ ఓవర్లలో సెయింట్ కిట్స్ బౌలర్ నసీమ్ షా వేసిన ఓవర్‌లో బెన్ మెక్‌డెర్మాట్ క్యాచ్‌ను వదిలేశారు. ఆ సమయంలో అతడు 32 పరుగులు చేశాడు. ఆపై ఎవ్వరికీ ఛాన్స్ ఇవ్వకుండా బౌండరీల వర్షం కురిపించాడు.



# అధికారులు అప్రమత్తంగా ఉండాలి లి ప్రజలు సహకరించాలి.. రాష్ట్ర మంత్రి సీతక్క






**మంగపేట, ఆగస్టు 18 ( అక్షర కలం ) :**

భారీ వర్షాలు వరదలు నేపథ్యంలో అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ ( సీతక్క ) అధికారులను ఆదేశించారు. ములుగు జిల్లా మంగపేట మండలంలోని కమలాపురం గాంపోనిగూడెంలోని లోతట్టు ప్రాంతాలను రాష్ట్ర మంత్రి సీతక్క సోమవారం పరిశీలించారు. మండలంలోని వరదల పరిస్థితిని తాసిల్దార్ తోట రవీందర్, ఎస్సై టీవీఆర్. సూరి, ఎంపీఓ పొదిల్ల శ్రీనివాస్ తదితర అధికారులను, స్థానిక కాంగ్రెస్ నాయకులను అడిగి మంత్రి సీతక్క తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలించే అధికారులకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విపత్కర పరిస్తితుల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని అన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని పరిశీలించాలని, పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కూడా ప్రజలకు సహాయక చర్యలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ రోడ్డు కొరకు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన 4వ తరగతి విద్యార్థి- జి రోహిత్

**నాగార్జునసాగర్,అక్షర కలం/ ప్రతినిధి :**



నందికొండ మున్సిపాలిటీ 4వ వార్డు ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ రోడ్డు కంకర తేలి గుంతలు పడి అస్తవ్యస్తంగా ఉందని కావున కొత్త సిసి రోడ్డు నిర్మించాలంటూ ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థి గొట్టిముక్కల రోహిత్ నందికొండ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశాడు. వివరాల్లోకి వెళితే నందికొండ మున్సిపాలిటీ 4వ వార్డు ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ రోడ్డు కంకర తేలి గుంతలు పడి అస్తవ్యస్తంగా మారింది, వర్షాకాలంలో నీరు గుంతల్లో చేరి విద్యార్థులు స్కూలుకు వెళ్లడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు, ద్విచక్ర వాహనదారులు వెళ్లేటప్పుడు గుంతల్లో ఉన్న వర్షపు నీరు తమ స్కూల్ డ్రెస్సులపై, పుస్తకాలు మరియు ఒంటిపై పడి తాము అసహనానికి, అనారోగ్యానికి గురవుతున్నామని, తడిచిన బట్టలతో స్కూలుకు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నామని, గుంతలలో నిలిచి ఉన్న నీరు వల్ల దోమలు చేరి సీజనల్ వ్యాధులకు తరచూ గురవుతున్నామని, కావున తమ బాధలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే సిసి రోడ్డును నిర్మించాలని నందికొండ మున్సిపాలిటీ 2వ వార్డుకు చెందిన గొట్టిముక్కల రోహిత్ తండ్రి పేరు జి శివశంకరాచారి, వినూత్నంగా ఆలోచించి తన తండ్రి సహకారంతో నందికొండ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.

# నందికొండ మున్సిపాలిటీ ఆరవ వార్డులో ఘనంగా వన బోజనాల పండగ...


**అక్షర కలం /ప్రతినిధి :**



నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీ ఆరో వార్డుకు చెందిన, నందికొండ కాలనీ వాస్తవుల ఆధ్వర్యంలో, శ్రావణ మాసం, వనభోజనాల, పండుగను ఘనంగా నిర్వహించారు, మహిళలు, అమ్మవారికి,బోనాలు సమర్పించి, కోడిపుంజులు, యాటపోతులతో, డప్పు వాయిద్యాలతో, అమ్మవారికి మొక్కులు, తీర్చుకున్నారు, సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని, అందరూ కూడా అష్ట ఐశ్వర్య ఆరోగ్య సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో, నందికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్, చిన్న గురవయ్య, ముసలయ్య, కనకయ్య, ప్రసాదు, నరేష్, నాగార్జున, నాగరాజు, ఏడుకొండలు,ముత్తయ్య,యాకోబు, సైదులు, విష్ణు, మురళి, మహిళలు,తదితరులు పాల్గొని పండగ ఘనంగా నిర్వహించారు,

### 375వ జయంతి ఉత్సవం పురస్కరించుకొని నూతన విగ్రహాన్ని ఆవిష్కరణ

అక్షరకలం, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి : వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ .సర్దార్ సర్వయీ పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవం పురస్కరించుకొని, సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన నూతన విగ్రహాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేసి జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సర్దార్ పాపన్న గారి పోరాటాలు, త్యాగాలు వెనకబడిన వర్గాల గౌరవాన్ని కాపాడటమే కాకుండా సామాజిక సమానత్వానికి మార్గదర్శకమయ్యాయని అన్నారు. ఆయన జయంతిని రాష్ట్ర స్థాయి వేడుకలుగా జరపడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి జి ఐ ఐ సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి, సంగారెడ్డి నియోజకవర్గం శాసన సభ్యులు చింతా ప్రభాకర్ ,జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# సాగర్ ప్రాజెక్ట్ లో జలసవ్వడి....

పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ..

శ్రీశైలం డ్యాం నుండి 3,05,553 క్యూసెక్కుల భారీగా ఇన్ఫ్లో ...

26 కస్ట్ గేట్లు ఎత్తిన ఎన్ఎస్పి అధికారులు...



**అక్షర కలం /ప్రతినిధి:**

నాగార్జునసాగర్ వైపు కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుండటంతో... నాగార్జున సాగర్ రిజర్వాయర్ నిండుకుండలా మారింది.శ్రీశైలం డ్యాం 9 గేట్లు 10 ఫీట్ల మేర ఎత్తి నీటిని నాగార్జున సాగర్ జలాశయం కు విడుదల చేస్తున్నారు.శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్ కు 3,05,553 క్యూసెక్కుల నీరు భారీగా ఇన్ ఫ్లో రావడంతో నీటిమట్టం గణనీయంగా పెరిగింది.. దీంతో సోమవారం నాడు సాగర్ ప్రాజెక్టు అన్ని గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసిన ఎన్. ఎస్.పి.అధికారులు..నాగార్జునసాగర్‌కు భారీగా వరద వస్తున్న నేపథ్యంలో 22 గేట్లను 5 ఫీట్లు, 4 గేట్లు 10 ఫీట్లు మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగర్జున సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో లోతట్టు ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.కృష్ణ బేసిన్‌లో అన్ని ప్రాజెక్టులు నిండుకుండల్లా కనిపిస్తున్నాయ్.అన్ని ప్రాజెక్టులు నిండుకుండల్లా మారడంతో అక్కడి నుంచి వరద నీరు మొత్తం ఇప్పుడు నాగార్జున సాగర్‌కి వచ్చి చేరుతోంది.ఈ సారి వర్షాలు బాగా కురవడం, ఎగువనుంచి వరదనీరు పోటెత్తడంతో, అటు శ్రీశైలం, ఇటు నాగార్జునసాగర్ నిండుకుండల్లా కనిపిస్తున్నాయి.

**నాగార్జునసాగర్ నీటి సమాచారం...**

పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 585.80 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 299 టీఎంసీల నీరు నిల్వ ఉంది.క్రస్ట్ గేట్ల ద్వారా 2,25,106 జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 28,826 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 6006 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాలువ ద్వారా 4,949 ఎస్.ఎల్.బి.సి ద్వారా 2,400 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా 300క్యూసెక్కుల నీటి . నాగార్జునసాగర్ జలాశయానికి మొత్తం ఇన్ఫ్లో 3,05,553 క్యూసెక్కులు కాగా ,రిజర్వాయర్ నుండి మొత్తం 2,67,587 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# యువతను చెడు వ్యసనాలకు దూరం చేసి క్రీడల వైపు మళ్లించాలి :

స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ చైర్మెన్ కె.శివసేనారెడ్డి:



**హైదరాబాద్: ఆగష్టు 18,( అక్షర కలం):**



ఈ నెల 20వ తేదిన జరగనున్న 3కే రన్ కి సంబందించిన పోస్టర్, మరియు టి షర్ట్ లను క్రీడా యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, మాజీ పార్లమెంటు సభ్యుడు, టిపిసిసి ప్రచార కమిటీ చైర్మేన్ టి.మధుయాష్కి గౌడ్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ కె.శివసేనారెడ్డి లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ, నేటి యువతరాన్ని క్రీడల వైపు మళ్లించేందుకే మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జన్మదినోత్సవాన్ని పూరసాకరించుకోని కొత్త పేట చౌరస్తా నుండి సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం వరకు 3కే రన్ కొనసాగుతుందని, యువకులు , బాల బాలికలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శివసేనారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ స్పోర్ట్స్ ఫేడరేషన్ అధ్యక్షుడు దొంతి వినోద్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీపాల్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, లింగాల కిశోర్ గౌడ్, డాక్టర్ బి.లక్ష్మయ్య, జాతీయ స్థాయి క్రికెట్ కోచ్స్ జై. రాజ శేఖర్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు, మొక్కలు నాటడం శ్రమదానం, పరిశుభ్రత వంటి కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.

**అక్షర కలం /ప్రతినిధి :**

సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ బాగా చదువుకోవాలని, అందరికీ మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు చదువు ఒక్కటే మార్గం అని, ముందే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధన కోసం కృషి చేయాలన్నారు. చదువుతోపాటు, మొక్కలు నాటడం, శ్రమదానం చేయటం, పరిశుభ్రత కార్యక్రమాలు వంటివి విద్యార్థి దశ నుండి చేపట్టాలని, ఇలాంటి కార్యక్రమాలు ఎంతో సంతృప్తిని ఇస్తాయని అన్నారు. జిల్లాలో వనమహోత్సవం కింద పెద్ద ఎత్తున మొక్కలను నాటుతున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ ,ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .



# జల భీభత్సం

జన జీవనం అస్తవ్యస్తం

ఎడతెరిపి లేని వర్షం

పొంగిన వాగులు, వంకలు

ఇండ్లలోకి చేరిన వరద నీరు

నీట మునిగిన పంటపొలాలు

పెరుగుతున్న గోదావరి నీటి మట్టం





**మంగపేట, ఆగస్టు 18 ( అక్షర కలం )**

: ఆదివారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ములుగు జిల్లా మంగపేట మండలంలోని వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలలో వరద నీటితో పంట పొలాలు నీట మునిగాయి. ఆకాశానికి చిల్లు పడిందా అనే విధంగా కురుస్తున్న వర్షాల వలన మండలంలోని పలు చెరువులు మత్తడి ( అలుగు )పడి ప్రవహిస్తున్నాయి. కమలాపురంలో ఎర్రవాగు, మంగపేటలో గౌరారం వాగు, రాజుపేటలో ముసలమ్మవాగు, కప్పవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. బొమ్మాయిగూడెం కొత్తూరు మొట్లగూడెం మధ్య గౌరారం వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో బొమ్మాయిగూడెంకు బాహ్య ప్రపంచానితో సంబంధాలు తెగిపోయాయి. శనిగకుంట గ్రామ సమీపంలోని కూడలి ఒర్రె ఉధృతి తీవ్రంగా పెరగడంతో సోమవారం ఉదయం నుండి రాకపోకలు నిలిచిపోయాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలో కొన్ని ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలలో ఇండ్ల చుట్టూ వరద నీరు చేరింది. వరద నీటితో పాటు గోదావరి ఎగువ ప్రాంతం నుండి వస్తున్న నీటితో గోదావరి నీటి మట్టం క్రమేపీ పెరుగుతుంది. ఏటూరునాగారం – బూర్గంపహాడ్ రహదారిపై రైతు వేదిక ప్రాంతంలో రోడ్డుపై మూడు అడుగుల మేర వరద నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు ఇబ్బంది అయింది. ఏటూరునాగారం కమలాపురం మధ్యలో జీడివాగు కాజ్ వేపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలను అధికారులు నిలిపివేశారు. మంగపేట తహసీల్ కార్యాలయం, ఎంపీడీఓ ఆఫీస్, మండల విద్యా వనరుల కేంద్రం, రైతు వేదిక తదితర కార్యాలయాలు జల దిగ్బందంలో చిక్కుకున్నాయి. కమలాపురం విద్యుత్ సబ్ స్టేషన్ లోకి వరద నీరు చేరింది. కమలాపురంలో ఎర్రవాగు వరద ఉధృతికి ఇందిరా కాలనీ , భగత్ సింగ్ కాలనీలోని పలు ఇండ్లలోకి వరద నీరు చేరింది. కమలాపురం ఆర్ఎంసి స్కూల్ లో లోతట్టు ప్రాంత ప్రజల కోసం పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. మంగపేటలోని పొద్మూరు , వడ్డెర కాలనీలలోకి వరద నీరు చేరింది. మండల కేంద్రమైన మంగపేటలో వరద నీరు బయటకు వెళ్లేందుకు పంచాయతీ కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో తగిన చర్యలు తీసుకున్నారు. మండలంలోని లోతట్టు ప్రాంతాలను తహసీల్దార్ తోట రవీందర్, ఎస్సై టీ.వీ.ఆర్ సూరి, ఎంపీడీఓ భద్రు నాయక్, ఎంపీఓ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర రావు తదితరులు పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు.

# మోండా మార్కెట్ లో దళితుడిపై మార్వాడిల దాడిని ఖండిస్తున్నామని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి.

**అక్షర కలం / ప్రతినిధి :**



ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఓయూ జేఏసీ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో మార్వాడి గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ మోండా మార్కెట్ లో రోడ్డుపై పార్కింగ్ విషయంలో ఎస్.కె జూలరి యజమాని, అతని అనుచరులు సాయికుమార్ పై దాడిని ఖండిస్తూ తెలంగాణ వ్యాప్తంగా ఆగస్టు 22న బంద్ కు పిలుపునిస్తున్నామని బందులో తెలంగాణ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మార్వాడి, రాజస్థాన్ గుజరాతీలు తెలంగాణకు వలస వలస వచ్చి జ్యువలరీ, హార్డ్వేర్, కిరాణా, ఎలక్ట్రిక్ ,స్వీట్, మొబైల్ షాప్ పారిశ్రామిక రంగంలో కూడా విస్తరించి తెలంగాణలో నాసిరకం వస్తువులు విక్రయిస్తూ కోట్లల్లో లాభాలు గడిస్తూ తెలంగాణ కుల వృత్తులను కనుమరుగయ్యేలా చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నది నీళ్లు, నిధులు, నియమకాలు అలాంటి తెలంగాణను ఎక్కడినుండో వలస వచ్చినా రాజస్థాన్ గుజరాతీలు తెలంగాణ సంస్కృతిని అగౌర పరుస్తున్నారని మండిపడ్డారు. 60 సంవత్సరాలు ఆంధ్ర పెత్తందారుల నుండి తెలంగాణ కాపాడుకుంటే ఇప్పుడు మార్వాడీలు తెలంగాణ దోచుకుంటున్నారు. తెలంగాణ ప్రజలు మార్వాడి షాపుల్లో వస్తువులు కొనుగోలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు.వెంటనే మార్వాడీలు తెలంగాణను విడిచిపెట్టి వెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దరువు రమేష్, రమేష్, రాజేందర్, శివాజీ, చరణ్, అరుణ్, కుమార్, జలంధర్, రాజు, శ్రీనివాస్, రాము, సంతోష పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

అక్షర కలం/ ప్రతినిధి:

జిల్లాలో ఇప్పటివరకే. సుమారు 70 శాతం మంది రైతులు యూరియాను కొనుగోలు చేశారని,జిల్లాలో ప్రణాళిక ప్రకారం యూరియాను రైతులకు అందించడం జరుగుతున్నదని అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో యూరియా, ఇతర ఎరువుల లభ్యత, నియంత్రణలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి, ఇతర అధికారులతో సమీక్షిస్తూ యూరియాను వ్యవసాయేతర పనులకు వాడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా వ్యవసాయానికి కాకుండా పరిశ్రమలు, ఇతర పనులకు వాడినట్లయితే అలాంటి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించారు. యూరియా పక్కదారి పట్టకుండా పోలీస్ ,రెవిన్యూ ,ఇతర అధికారులు,సిబ్బందితో ఏర్పాటుచేసిన టాస్క్ ఫోర్స్ కమిటీలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. యూరియా కొరతను అధిగమించేందుకు రైతులు ఒక పంట కాలంలో నానో యూరియాను వినియోగించాలని, నానో యూరియా వల్ల మంచి ఫలితాలను పొందవచ్చని, ఈ విషయంపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆమె ఆదేశించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక








## పరేడ్‌లో జంటగా కనిపించిన విజయ్ దేవరకొండ- రష్మిక.

అమెరికాలోని న్యూయార్క్‌లో నిర్వహించిన 43వ వార్షిక ఇండియా డే పరేడ్ గ్రాండ్‌గా జరిగింది. భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జాతీయ ఉత్సవాలుగా జరుపుకునే క్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ప్రతి సంవత్సరం ఈ పరేడ్‌ను నిర్వహిస్తూ వస్తుంది. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత కాన్సులేట్ ఆధ్వర్యంలో అమెరికాలో అతిపెద్ద భారతీయ పరేడ్ అయిన "ఇండియా డే పరేడ్" అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు వేలాదిమంది భారతీయ అమెరికన్లు, విదేశీ స్నేహితులు హాజరయ్యారు. ప్రముఖ సినీతారలు రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ ఈ కార్యక్రమానికి 2025 సంవత్సరానికి గాను "గ్రాండ్ మార్షల్స్"గా హాజరై పరేడ్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## అర్జున్ చక్రవర్తి విన్యాసాలు

విజయ రామరాజు టైటిల్‌రోల్ చేసిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి'. విక్రాంత్ రుద్ర దర్శకుడు. శ్రీని గుబ్బల నిర్మాత. విడుదలకు ముందే 46 అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న ఈ చిత్రం ఈ నెల 29న విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఆదివారం 'అర్జున్ చక్రవర్తి' యాంథమ్‌ని మేకర్స్ విడుదల చేశారు. విక్రాంత్ రుద్రా రాసిన ఈ పాటను విఘ్నేష్ భాస్కరన్ స్వరపరిచారు. దీపక్ బ్లూ, బృథ్వీవ్ సత్యకుమార్, విఘ్నేష్ పాయ్ కలిసి ఆలపించారు. విజయరామరాజు ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అవుతున్న విజువల్స్, వండర్‌ఫుల్ లొకేషన్స్ ఈ పాటలో చూడొచ్చు. హర్షరోషన్, అజయ్, అజయ్‌ఘోష్, దయానంద్‌రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: జగదీష్ చీకాటి.






## రాజాసాబ్ కోసం నిధి ప్రార్థన


సినీప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ప్రభాస్ 'ది రాజాసాబ్' ముందు వరుసలో ఉంటుంది. మారుతి దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా అద్భుతం త్వరలో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ది కుమార్ కథానాయికలుగా నటిస్తున్న విషయం తెలిసిందే. నిధి అగర్వాల్ పుట్టిన రోజు సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సినిమాలోని ఆమె పాత్రకు చెందిన స్పెషల్ పోస్టర్‌ని మేకర్స్ ఆదివారం విడుదల చేశారు.





## 45ఏండ్ల తర్వాత తెలుగులో?

బాలీవుడ్ అగ్ర నటుడు అనిల్‌కపూర్ తన కెరీర్ ప్రారంభంలో తెలుగులో నటించారు. ఆ సినిమా పేరు 'వంశవృక్షం'. దర్శకుడు బాపు. మళ్లీ ఇన్నాళ్లకు తెలుగులో ఆయన నటించనున్నట్టు విశ్వసనీయ సమాచారం. తమిళ హీరో సూర్య కథానాయకుడిగా, టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. సితార ఎంటైర్టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'విశ్వనాథ్ అండ్ సన్స్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ సినిమాలోనే అనిల్‌కపూర్ కీలకమైన పాత్ర పోషిస్తున్నారట. వెంకీ అట్లూరి ఇప్పటివరకూ రాసిన స్క్రిప్టులన్నింటిలో ఈ స్క్రిప్ట్ చాలా బాగా వచ్చిందని ఇన్‌సైడ్ టాక్. మమితాబైజు కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి జి.వి.ప్రకాశ్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాకు చెందిన మరిన్ని అప్‌డేట్స్ త్వరలో రానున్నాయి.



## మన చరిత్రలో హలగలి ఓ అధ్యాయం..

డాలీ ధనంజయ, సప్తమిగౌడ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న హిస్టారికల్ ప్రాజెక్ట్ 'హలగలి'. సుఖేష్ నాయక్ దర్శకుడు. కళ్యాణచక్రవర్తి ధూళిపల్ల నిర్మాత. రెండు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతున్నది. తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో చిత్రీకరిస్తున్నారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఈ సినిమా గ్లింప్స్‌ని లాంచ్ చేశారు. ధనంజయ కమాండింగ్ అవతార్‌ని ఈ గ్లింప్స్ ప్రజెంట్ చేసింది. 'ఇది ఎవరికీ తెలియని కథ. 'హలగలి' అంటే కర్ణాటకలో గ్రేట్ ఎమోషన్. ఓ గొప్ప ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా అవుతుంది.' అని డాలీ ధనంజయ చెప్పారు. ఇది మన నేల కథ అని, చాలా బిగ్‌స్కేల్‌లో నిర్మితమవుతున్న ఈ సినిమాలో నటించడం అదృష్టంగా భావిస్తున్నానని కథానాయిక సప్తమి గౌడ్ అన్నారు. నిర్మాత మాట్లాడుతూ 'డైరెక్టర్ సుఖేష్ పాషన్‌తో ఈ సినిమా చేస్తున్నారు, 'హలగలి' చరిత్రలో ఒక అధ్యాయం. బ్రిటిష్‌కి వ్యతిరేకంగా వారు చేసిన పోరాటం చిరస్మరణీయం. ఒక పార్ట్‌లో చెప్పాల్సిన కథ కాదిది. కర్ణాటక పదవ తరగతి పాంత్యాశంలో దీనిపై పాఠం ఉంది. దీనిపై రీసెర్చ్ చేస్తే గూజ్‌బంప్స్ వచ్చాయి. అంతగొప్ప కథ. అందుకే రెండు భాగాలుగా తీస్తున్నాం.' అని తెలిపారు. 40శాతం చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని దర్శకుడు పేర్కొన్నారు.

# సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు నిర్ణీత నమూనాలో సమర్పించాలి... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుపై సమీక్షించిన అదనపు కలెక్టర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు నిర్ణీత నమూనాలో సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా



అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుపై అధికారులతో



సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల పై విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మన జిల్లాలో ప్రతి ప్రభుత్వ కార్యాలయ భవనాలపై, వీలున్న ప్రదేశాల్లో సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన విద్యుత్ బిల్లుల వివరాలు, రూఫ్ టాప్ ఏరియా, బిల్డింగ్ ఏజ్, యూ.ఎస్.సి. నెంబర్, క్యాటగిరి (ఎల్.టి/హెచ్.టి) వంటి వివరాలను నిర్ణీత ప్రొఫార్మాలో సమర్పించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఖమ్మం జిల్లాలో 4 వేల 700 కు పైగా ప్రభుత్వ కనెక్షన్ లు



ఉన్నాయని, 30 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవకాశాలు ఉన్నట్లు విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారని అన్నారు. ప్రతి అధికారి తమ కార్యాలయ భవనం, రూఫ్ టాప్, జి.పి.ఎస్. కో ఆర్డినేట్స్, ఎలక్ట్రికల్ ప్యానెల్ వంటి అంశాల ఫోటోలు సమర్పించాలని అన్నారు. విద్యా శాఖ పరిధిలోని విద్యా సంస్థలు, సంక్షేమ శాఖ పరిధిలోని హాస్టల్స్, పర్యాటక శాఖ రిసార్ట్స్, అటవీ శాఖ కార్యాలయాలు, దేవాదాయ శాఖ పరిధిలో, పంచాయతీ రాజ్, కార్పోరేషన్ మొదలైన వివిధ శాఖల అధికారులు సోలార్ విద్యుత్ ప్యానల్ ఏర్పాటు వివరాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పన్నుల నికర ఆదాయంలో గత ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రాలకు రావాల్సిన వాటా ఎంత..?

**15వ ఆర్థిక సంఘం సూచన, కేంద్రం చేపట్టిన అధికార వికేంద్రీకరణ స్థాయి, రాష్ట్ర నిర్దిష్ట గ్రాంట్ల వివరాలు తెలపండి**

**లోక్ సభలో కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం: కేంద్ర పన్నుల నికర ఆదాయంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రాలకు రావాల్సిన వాటా ఎంత..? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా సోమవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ. రాష్ట్రాలకు వాటా పై 15వ ఆర్థిక సంఘం సూచన, ప్రభుత్వం చేపట్టిన అధికార వికేంద్రీకరణ స్థాయి, రాష్ట్ర నిర్దిష్ట గ్రాంట్ల వివరాలను తెలపాల్సిందిగా కోరారు. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు. రాష్ట్రాల వాటా రూ. 12.86లక్షల కోట్లు..2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి.. పన్నులు, సుంకాల నికర ఆదాయంలో రాష్ట్రాల వాటా మొత్తం రూ. 12,86,885.44కోట్లు ఉన్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి తెలిపారు. 41 శాతం తక్కువగా ఉందా..? అని.. ఎంపీ ప్రశ్నించగా..15వ ఆర్థిక సంఘం ఆమోదించబడిన సిఫార్సుల ప్రకారం ఉన్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థలకు కేంద్రం నేరుగా ఎలాంటి పన్ను కేటాయించలేదని తెలిపారు. రాష్ట్ర నిర్దిష్ట గ్రాంట్లను కేంద్రం విడుదల చేయట్లేదు..15వ ఆర్థిక సంఘం చేసిన సిఫార్సులపై తీసుకున్న చర్యలకు సంబంధించిన మెమోరాండంలో రాష్ట్ర- నిర్దిష్ట గ్రాంట్లను ప్రత్యేకంగా అంగీకరించలేదని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పేర్కొన్నారు. దీని ప్రకారం.. రాష్ట్ర - నిర్దిష్ట గ్రాంట్లను విడుదల చేయడం లేదని వివరించారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రిజన్ ఫ్రీ రివిజన్ కార్యక్రమం లో భాగంగా సోమవారం కలెక్టర్ ఛాంబర్ రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధ్యక్షతన సమావేశం



సూర్యాపేట,అక్షర కలం/ ప్రతినిధి :

ఈ సమావేశంలో ఓటర్స్ జాబితా ప్రక్రియ గురించి, 1200 దాటిన పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు గురించి, కొత్త పోలీస్ స్టేషన్లు ఏర్పాటు గురించి, కొత్త బి ఎల్ ఓ లు , బిఎల్ఓ సూపర్వైజర్స్ ఏర్పాటు చేయడం గురించి, జిల్లాలో కొత్తగా 27 పోలింగ్ స్టేషన్స్ ఏర్పాటు అవుతున్నందున దీనికి సంబంధించి వివరాలు గురించి చర్చించారు. ప్రతి పోలీస్ స్టేషన్ కు బి ఎల్ ఏ లను ఏర్పాటు చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరినారు. ఓటర్ దరఖాస్తు ఫారం పెండింగ్ అలాగే బి ఎల్ వో ల పనితీరు గురించి చర్చించినారు. కొన్ని పోలింగ్ స్టేషన్లో ఓటర్లు చాలా దూరం నుండి వచ్చి ఓటు వేయడం జరుగుతుందని, దగ్గర పోలింగ్ స్టేషన్స్ కేటాయించాలని రాజకీయ నాయకులు కలెక్టర్ కు సూచించారు. రాజకీయ పార్టీ ప్రతినిధుల కొత్త పోలింగ్ స్టేషన్ లపై సలహాలు, సూచనలు స్వీకరించటం జరిగిందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి సమావేశమునకు కాంగ్రెస్ తరపున చెకిలం రాజేశ్వరరావు, బి ఆర్ ఎస్ తరపున సవరాల సత్యనారాయణ, బిజెపి తరపున హబీద్, వైయఎస్ఆర్ సీపీ తరుపున దేగల రమేష్, బీఎస్పీ తరపున స్టాలిన్, ఎలక్షన్ సూపరిటిండెంట్ శ్రీనివాసరాజు, డి టి వేణు తదితరులు పాల్గొన్నారు.

# నిరంకుశ పాలనను ఎదిరించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్:- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ నియోజకవర్గం / అక్షర కలం (ప్రతినిధి)**

నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి సందర్భంగా సోమవారం రోజున పట్టణంలోని సెంటర్ నందు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బహుజన రాజ్యం కోసం జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహనీయుడు సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. మొగల్ సామ్రాజ్యానికి వెన్నులో వణుకు పుట్టించిన మహావీరుడు అని నిరంకుశ పాలనకు, పెత్తందారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి బహుజనుల ఔన్నత్యాన్ని చాటేలా ప్రతి ఒక్కరు కృషి చేశారని , ఆయన ధీరత్వాన్ని పోరాట స్ఫూర్తిని అలవర్చుకోవాలని అన్నారు. సర్వాయి పాపన్న చూపిన బాటలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.



# సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**





సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొని, సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్న గౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని, వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. సమానత్వం, స్వాభిమానం కోసం 400 సంవత్సరాల క్రితమే గొంతెత్తిన మహనీయుడన్నారు. సర్వాయి పాపన్న కనబర్చిన పోరాటం, తెగువ ఎంతో ప్రశంసనీయమైనదని కొనియాడారు. అసమానత, వివక్షపై ధిక్కార స్వరం వినిపించి, హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారన్నారు. వివక్షకు గురియైన వర్గాలను ఐకమత్యం చేసి ముందుకు సాగారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. సంక్షేమ హాస్టళ్లలో ఉచిత విద్యాబోధన, వసతితో పాటు, స్కాలర్ షిప్ లు అందజేస్తున్నామన్నారు. కుల వివక్ష లేకుండా, సమానావకాశాలు గల సమాజ స్థాపన కోసం సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, బీసీ కుల సంఘ నాయకులు కత్తి నెహ్రూ గౌడ్, బీసీ సంఘాల నాయకులు బొమ్మా రాజేశ్వర రావు, జి శంకర్ రావు, ఎన్. స్వరూప, ఎం. లింగయ్య, ఎన్. సురేష్, ఎ. కృష్ణ, డి. ఉపేందర్, జి. వెంకన్న, జి.ఎస్. వాసు, వెంకటప్పయ్య, జి. గోపగాని శంకర్ రావు, ఎం. మహేష్, తాటి వెంకటేశ్వర రావు, యదవల్లి సైదులు గౌడ్, అంబాల వెంకటేశ్వర్లు గౌడ్, అంబాల వెంకట నారాయణ గౌడ్, మేకల శ్రీనివాసరావు, బండి నాగేశ్వరరావు, పొడకంటి రాంబాబు, షేక్ షకీన, బలగం శ్రీనివాసరావు, మొక్క శేఖర్ గౌడ్, పెరుగు వెంకన్న, కొండెం కరుణాకర్ గౌడ్, , బీసీ కుల సంఘ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు పునరావాస కేంద్రాలు ఏర్పాటు

### 31 కుటుంబాలు తరలింపు



**మంగపేట, ఆగస్టు 18 ( అక్షర కలం ) :**

రెండు రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని పలు లోతట్టు ప్రాంతాలు లోకి వరద నీరు చేరింది. దీంతో మండలంలోని కమలాపురంలో 15 కుటుంబాలు,నరసింహ సాగర్ లో 16 కుటుంబాలను అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించారు. తహసీల్దార్ తోట రవీందర్, ఎస్సై టీవీఆర్. సూరి, మండల ప్రత్యేక అధికారి సిద్ధార్థ రెడ్డి, ఎంపీడీవో బద్రునాయక్,ఎంపీఓ శ్రీనివాస్ ఐదుగురు ఒక టీం గా ఏర్పడి మండలంలోని వరద పరిస్థితిని పరిశీలిస్తూ లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాలలోని ఇండ్లలో నీరు చేరిన కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి అక్కడ తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. సహాయక చర్యలో కోసం ఎస్డిఆర్ఎఫ్ కు సంబంధించి 27 మందితో ఒక టీమును మండలంలో సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోధనభ్యాస ఉపకరణాలు ప్రదర్శన

**చిట్యాల / అక్షర కలం ( ప్రతినిధి)**

చిట్యాల మండల స్థాయి బోధనభ్యాస ఉపకరణాల మేళను చిట్యాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించారు ఈ మేళాలో మండలంలోని పలు ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తాము తయారు చేసినటువంటి బోధనభ్యాస ఉపకరణాలను లను ప్రదర్శించారు . ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధన అభ్యసన కార్యక్రమం నిర్వహించే సందర్భంలో పిల్లలకు తాము భోధించే అంశం పై పట్టు సాధించుటకు బోధనభ్యాస ఉపకరణాలు ఎంతో ఉపయోగపడతాయని,



అంతేకాకుండా విద్యార్థులకు విద్యాభ్యాసంలో విద్యార్థులు ఇటువంటి ఉపకరణాలవల్ల ప్రత్యేక శ్రద్ధను చూపుతారని తెలియజేశారు. చిట్యాల మండల స్థాయి నుండి క్రింద 10 ఉత్తమ బోధనాభ్యాస ఉపకరణాలను తయారు చేసిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను జిల్లా స్థాయికి ఎంపిక చేసామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి- అదనపు కలెక్టర్ మాధురి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్షరకలం :**



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనసాగించిన పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని వక్తలు పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన జయంతోత్సవ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, డిఆర్ఓ పద్మజారాణి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆనంతరం అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ... పోరాట యోధుడు పాపన్నగౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ కనబర్చిన పోరాట తెగువ ఎంతో ప్రశంసనీయమైనదని కొనియాడారు. పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన వేడుకల్లో వక్తలు మాట్లాడుతూ, రాచరిక వ్యవస్థ కొనసాగుతున్న ఆ రోజుల్లో కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న ఓ సాధారణ వ్యక్తి కుల వృత్తిపై పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ అసామాన ధైర్య సాహసాలతో పోరాటం చేయడం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని సర్వాయి పాపన్న తెగువను కొనియాడారు. నాటి మొఘల్ రాజుల దౌర్జన్యాలను ఎండగడుతూ వేలాది మందితో సైన్యాన్ని సమీకరించుకుని పన్నుల వ్యవస్థ లేని గొప్ప పరిపాలనను పాపన్న గౌడ్ అందించారని కొనియాడారు. గోల్కొండ కోటను సైతం పాలించడం సర్వాయి పాపన్న ధైర్య సాహసాలను చాటుతోందన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ మార్గదర్శకత్వం ఎంతో అనుసరణీయమని అన్నారు.

# ప్రజావాణికి 28 ఫిర్యాదులు

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్షరకలం : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ పి ప్రావీణ్య , అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 28 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే అన్ని శాఖల సిబ్బందికి ఫేస్ రికగ్నిషన్ సిస్టం ద్వారా హాజరు నమోదు చేయాలని, అందరూ సమయపాలన పాటించాలని, దీనిని డిఆర్ఓ, కలెక్టరేట్ ఏఓ స్థాయిలో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు.జనవరి ఒకటి నుండి ఇప్పటి వరకు మున్సిపల్ కార్పోరేషన్ వద్ద 37, జిల్లా విద్యా శాఖ అధికారి వద్ద 28, సర్వే ల్యాండ్ రికార్డ్స్ 26, ఎన్.పి.డి.సి.ఎల్ 22, జి.జి.హెచ్. 17, వైద్య ఆరోగ్య శాఖ 8, పంచాయతీ రాజ్ శాఖ వద్ద 7 జిల్లా ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటితో పాటు సి.ఎం. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను జిల్లా అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.మన కార్యాలయాలకు ప్రజా ప్రతినిధులు పంపే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో పని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనల వివరాలను తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు. వార్తా పత్రికలో ప్రచురితమయ్యే వ్యతిరేక వార్తలపై క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యల వివరాలు అందించాలని అన్నారు. ఖమ్మం రూరల్ మండలం మంగలగూడెం గ్రామానికి చెందిన కొప్పుల బుచ్చమ్మ తన భర్త నుండి వారసత్వంగా సంక్రమించిన భూమి తన పేరు మీద రెవెన్యూ రికార్డులలో నమోదు చేయడానికి తన కుమార్తెలు అడ్డుపడుతూ, వృద్ధాప్యంలో ఉన్న తనను ఇబ్బంది పెడుతున్నారని చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి తగు చర్యలు ఆదేశించారు.ఖమ్మం నగరానికి చెందిన జోగుపర్తి వెంకమ్మ తన ఇద్దరు కుమారులపై గతంలో ఫిర్యాదు చేశానని, కలెక్టర్, ఫిబ్రవరి 2025 లో జారీ చేసిన ఆర్డర్ ను తన కుమారులు పాటించడం లేదని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ, సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టం ప్రకారం కలెక్టర్ జారీ చేసిన అవార్డు అమలు జరిగేలా చూడాలని ఆదేశించారు.నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్ (ఎన్.యూ.జే.డి.ఎస్.) ఖమ్మం డివిజన్ సెక్రటరీ ఎం. రామ్ ప్రసాద్ రావు, భారత తపాలా శాఖలో దామాషా ప్రకారం పని చేసే గ్రామీణ తపాల సేవకులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఏ.ఓ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వేంసూర్ మండలం మర్లపాడు గ్రామానికి చెందిన పిల్లి సర్వేష్ తనకు దివ్యాంగ ఫింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం వికలాంగుల కాలనీకి చెందిన వేముల చంద్రకళ తాను ఆన్ లైన్ లో కొత్త కరెంట్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకున్నా ననీ, సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు..







జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు..

అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరణ..

మద్యం మత్తులో పట్టుబడిన వారిపై కేసులు నమోదు..

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఇటీవల రాత్రివేళలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ లా%ఽ%ఆర్డర్ ప్రసాద్ రావు పర్యవేక్షణలో ఆదివారం రాత్రి పోలీసులు ఎక్కడికక్కడ మోహరించి డ్రంకన్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు.అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరించారు. మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులపై కేసులు నమోదు చేశారు. వారికీ న్యాయస్థానంలో జైలు శిక్ష, జరిమానాలు పడేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు.అదేవిధంగా జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టారు.జాతీయ రహదారులపై నియంత్రణ లేని నిర్లక్ష్యమైన రాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, మద్యం మత్తులో డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ చేయడం ద్వారానే ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో ప్రమాదానికి గురై మరణిస్తున్నారని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు ఖచ్చితంగా డ్రంకెన్ %ఽ% డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్లు ధరించని వాహనదారులుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రమాదల సంఖ్య తగ్గించవచ్చుని పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అదేశించారు.ముఖ్యంగా మద్యం మాత్తులో రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని, ఈ క్రమంలోనే ఇలాంటి వారిపై పోలీసులు స్పెషల్ ఫోకస్? పెట్టాలని అదేశించారు.ఎక్కడైనా వాహనం బ్రేక్డౌన్ అయిన అప్పుడు పక్కన రాళ్లు చెట్టుకొమ్మలు పెడుతున్నారని, రాత్రి సమయాలలో అవి కనపడక ఆగి ఉన్న వాహనాలను ఢీకోట్టడం జరుగుతోందని, దానివల్ల కూడా ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది అన్నారు..ఈ ఏడాది జనవరి నుండి ఆగస్టు 17వ తేదీ వరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 10,141 మంది వాహనదారులు పట్టుబడ్డారు. వారిపై పోలీసులు వివిధ కోర్టుల్లో ఛార్జ్‌షీట్లు దాఖలు చేశారు. ఈ ఏడాది ఏడు నెలలలో టూ, త్రీ వీలర్స్, 4 వీలర్స్, ట్రాక్టర్లు, టెంపోలు, టిప్పర్లు, బస్సు,లారీలు తదితర 607 రోడ్డు ప్రమాదాలు సంభవించగా,225మంది మృతిచెందగా, 526 మంది గాయపడ్డారని వివరించారు.ఇందులో 150 ద్విచక వాహన ప్రమాదల్లో 69మంది మృతి చెందారు.

# యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి...

రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి

యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు

ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేదు.. రైతులు ఆందోళన చెందవద్దు

యూరియా, ఎరువుల లభ్యతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావుతో కలిసి సోమవారం యూరియా, ఎరువుల లభ్యతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద్ రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురవడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మొక్కజొన్న వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం జరిగిందని తెలిపారు.మన దగ్గర ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ తో రైతులకు సరఫరా చేస్తున్నట్లు అన్నారు. రాబోయే 15 రోజుల పాటు యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ



అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రైవేటు డీలర్ల వద్ద ఉన్న యూరియా స్టాక్ సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు.సీఎస్ కే. రామకృష్ణారావు మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటి కప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించా లని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా, శాస్త్రీయంగా కేటాయింపులు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు.వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరాపై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా యూరియా కోసం రైతులు ఇబ్బంది పడరాదని, ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ అవసరం ఉన్న మేరకు యూరియా సరఫరాకు వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో యూరియా కొరత లేదని ఈ సందేశం ఫీల్డ్ లెవల్ లో వెళ్ళాలని అన్నారు. మండలాల్లో ఎక్కడైనా కొరత ఉంటే తనకు తెలియజేయాలని వెంటనే ఇతర ప్రాంతాల నుంచి స్టాక్ తెప్పిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా మార్క్ ఫెడ్ అధికారిణి సునీత, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం. డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి



చిట్యాల / అక్షర కలం (ప్రతినిధి)

చిట్యాల మండలం పరిధిలో ఉన్న ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నుంచి తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి గుత్తా అమిత్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, , కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు కచ్చితంగా నెరవేరుస్తుందని కాబట్టి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి వలసలు వస్తున్నారని అన్నారు.పార్టీ లో చేరిన వారిలో బోయ రాములు,ఉయ్యాల మల్లేష్, బోయ లక్ష్మయ్య ,జనపాల (దుబ్బ)యాదయ్య, వనకుల శంకర్, జనపాల రాంబాబు, వడ్డేపల్లి ప్రభాకర్,మత్రి విజయ్ మరియు తదితరులు పార్టీ లో చేరిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ %ఫీ%జు% పోలగోని స్వామి,సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, జనపాల శ్రీను, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

అక్షర కలం /భద్రాచలం

21వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం, బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా ఈరోజు జిల్లా అధికారులతో రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు భద్రాచలం డాక్టర్ తెల్లం వెంకట్రావు అశ్వారావుపేట ఎమ్మెల్యే శ్రీ జారే ఆదినారాయణ పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి,వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ మరియు జిల్లా అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

ఎడతెరిపి లేని వర్షాల కారణంగా ప్రజల ఆరోగ్య దృష్ట్యా హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

పట్టణంలోని అన్ని వార్డులలో విస్తృతంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలి

బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్

కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు

అక్షర కలం/ భద్రాచలం:

. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం పట్టణం మొత్తం వర్షపు నీరు కారణంగా, డ్రైనేజీ వ్యవస్థ పొంగి పొర్లటం ద్వారా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు చేపట్టాలని.. ప్రతి కాలనీలో జ్వర పీడితులు ఉన్నారని పట్టణంలోని అన్ని వార్డులలో ప్రజల ఆరోగ్య దృష్ట్యా హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజారోగ్యం బాగు చేయాలని, వర్షాల కారణంగా అన్ని వార్డులలో ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయిందని కాలువలలో వ్యర్థాలు పేరుకుపోయిన కారణంగా మురుగునీరు పోవడం లేదని అన్ని వార్డులలో విస్తృతంగా పారిశుద్ధం పనులు నిర్వహించాలని బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు,



# ధరలను నియంత్రించాలి.. బిఎస్పి పార్టీ డిమాండ్

అక్షరకలం / తిరుమలాయపాలెం:

తిరుమలాయపాలెం మండల కేంద్రం ఎంపీడీవో ఆఫీస్ హాల్లో జరిగిన ప్రజావాణిలో తిరుమలాయపాలెం మండలం బిఎస్పి పార్టీ నాయకులు మండలంలో నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను నిర్మాణానికి అవస రమైన ఇసుక స్టీల్ ఇటుక తదితర సామాగ్రి ధరలు విపరీతంగా పెరిగాయని అంతకు ముందు కంటే 50 నుంచి 70 శాతం అధిక ధరలు వసూలు చేస్తున్నారని వ్యాపారస్తులు సిండికేట్ గా మారి నిరుపేదల ఇండ్లకు అవసరమైన సామాగ్రి ధరలను అమాంతం పెంచారని వాటిపై అధికారులు సమీక్ష నిర్వహించి నియంత్రణ చర్యలు చేపట్టి నిరుపేదలు అప్పుల బారిన పడకుండా మంజూరైన,రూ. 5 లక్షల్లోనే ఇంటి నిర్మాణం పూర్తయ్యే విధంగా తగు చర్యలు చేపట్టాలని మండల అధికారులకు బిఎస్పి పార్టీ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి లిమట్లే నాగేశ్వరరావు లి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాకముందు ఇసుక ధర 3500 ఉండగా ఇప్పుడు అది అమాంతం రూ.7000/- నుంచి రూ.8000 /-వేల రూపాయలు వ్యాపారస్తులు వసూలు చేస్తున్నారని అలాగే స్టీల్ ధర 36000 ఉన్న ధర 51 నుంచి 53000 వరకు పెంచారని అలాగే ఇటుక ధర 9000 నుంచి 16 వేల వరకు పెంచారని ఇది సామాన్యుడు భరించే స్థాయిలో లేదని ఇదేవిధంగా ధరలు ఉంటే ఐదు లక్షల్లో ఇంటి నిర్మాణం అసాధ్యమని కావున ప్రభుత్వం వీటి ధరలపై నియంత్రణ విధించినిరుపేదలు ఐదు లక్షల్లోనే ఇంటి నిర్మాణం పూర్తయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే , అసెంబ్లీ నాయకులు పల్లెల రాజేంద్రప్రసాద్ , పోలెపొంగు నాని మహారాజ్. తదితర మండల నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పోలీస్ గ్రీవెన్స్ డే: జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



నల్లగొండ,అక్షరకలం/ ప్రతినిధి:

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ గారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 38 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పి గారు తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి గారు తెలిపారు.

# శిథిలా వ్యవస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలను, ఇండ్లను గుర్తించి ఇండ్లను ఖాళీ చేపించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్

సూర్యాపేట,అక్షర కలం/ ప్రతినిధి:

కలెక్టరేట్ కార్యాలయంలో ని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో, మున్సిపాల్టీలలో ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు నిర్వహించాలని అలాగే నీటి ద్వారా వ్యాపించే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబంధించి 26 దరఖాస్తులు,ఎంపిడిఓ లకి 9,మున్సిపల్ కమిషనర్లకి 5,ఎంప్లాయి మెంట్ అధికారికి 5,మిగిలిన 17 దరఖాస్తులు ఇతర శాఖలకి సంబంధించి వచ్చాయని మొత్తం 62 ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకి పంపించటం జరిగిందని వాటిని వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డి ఆర్ డిఎ పిడి వివి అప్పారావు,డి ఎఫ్ ఒ సతీష్ కుమార్,డి పి ఒ యాదగిరి, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి,సి పి ఒ కిషన్, సంక్షేమ అధికారిదయానంద రాణి, శ్రీనివాస్, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాలువలో పడ్డ ఎంపీడీఓ భద్రు నాయక్.

## ఎంపీడీఓకి త్రుటిలో తప్పిన ముప్పు....



మంగపేట, ఆగస్టు 18 ( అక్షర కలం ) :

ములుగు జిల్లా మంగపేట ఎంపీడీఓ బానోత్ భద్రు నాయక్ కు సోమవారం త్రుటిలో ముప్పు తప్పింది. మంగపేట మండలంలోని కమలాపురంలో లోతట్టు ప్రాంతంలోని ఇళ్లలోకి వరద నీరు వచ్చింది. దీంతో రెవెన్యూ, పోలీస్, పంచాయతీ అధికారులు లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో భగత్ సింగ్ కాలనీలో ఇండ్ల చుట్టో చేరిన వరద నీటిని పరిశీలించేందుకు నడిచి వెళ్తున్న ఎంపీడీఓ భద్రు నాయక్ సైడు కాలువలో జారి పడ్డాడు. గమనించిన తోటి అధికారులు, సిబ్బంది, స్థానికులు వెంటనే ఎంపీడీఓ భద్రు నాయక్ ను పైకి లేపారు. కాగా సైడు కాలువలో జారి పడడంతో ఎంపీడీఓ భద్రు నాయక్ కి గాయాలు అయ్యాయి.

# లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన జయరాం రెడ్డి

మంగపేట, ఆగస్టు 18 ( అక్షర కలం ) : ఆదివారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు మండలంలోని పలు లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను కలిసి వారికి ధైర్యం చెప్పారు. లోతట్టు ప్రాంత ప్రజల భయపడవలసిన పనిలేదని ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మండలంలోని లోతట్టు ప్రాంతాలలోని సమస్యలను, వరద పరిస్థితిని రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్ అధికారులకు ఎప్పటికప్పుడు వివరిస్తూ వారి సూచనలను, సలహాలను, ప్రజలకు తెలిపారు. మండలంలోని వరదల పరిస్థితిని మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్నచోట వాగులు, రోడ్లు దాటవద్దని సూచించారు. అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కూడా ఆయా గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ, అధికారులకు సహకరిస్తూ సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని జయరాం రెడ్డి పిలుపునిచ్చారు.



# పేదల చిరకాల వాంఛ నెరవేరుతోంది...

## భద్రాద్రి రాముని సాక్షిగా చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం...

## లక్ష మందితో జరగనున్న ఇందిరమ్మ గృహప్రవేశ మహోత్సవం..

## బెండలంపాడు గ్రామంలోసీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 27 ఇళ్ల గృహప్రవేశం..

## పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పేదలకు ఇళ్లు అందజేస్తున్న ప్రభుత్వం..

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.







అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

చంద్రుగొండ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామంలో ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరుకానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు , అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టరాగమయి తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు అన్న కల కలగానే మిగిలిపోయింది అని అన్నారు. అయితే, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ పథకాన్ని పునఃప్రారంభించి, మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్ల మంజూరుతో పేదవాడి చిరకాల వాంఛను ఈ పేదోడి ప్రభుత్వం అయినా ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు.ఈ శ్రావణ మాసం 21వ తేదీన శుభ ముహూర్తంలో ముఖ్యమంత్రి స్వయంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు అని తెలిపారు. ఈ గ్రామంలో మొత్తం 312 ఇండ్లు మంజూరయ్యగా, వాటిలో 72 ఇండ్లు పూర్తి అయ్యాయి. అందులో 27 ఇండ్లకు ముఖ్యమంత్రి చేతుల మీదగా గృహప్రవేశం జరగనుంది.గతంలో ఏ పేదవాడికీ అందని ఇళ్లను ఇప్పుడు ఈ ప్రభుత్వం పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి అర్హునికి అందజేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 22,500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇళ్లలో, సుమారు 2.5 లక్షల ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. మిగిలిన ఇళ్లు కూడా ఇందిరమ్మ కమిటీల ద్వారా పారదర్శకంగా అర్హులైనవారికి ఎంపిక చేసి మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.భద్రాద్రి రాముని సన్నిధిలో గతంలో ఈ పథకాన్ని ప్రారంభించాం. ఈరోజు అదే భద్రాద్రి నేలపై ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరగడం ఒక చారిత్రక ఘట్టం అని తెలిపారు.జిల్లాలో జరిగే ఈ మహోత్సవానికి సుమారు ఒక లక్ష మంది ప్రజలు పాల్గొంటారని అంచనా. కాబట్టి, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని గొప్ప విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అన్నారు. 20వ తేదీ మధ్యాహ్నం నుంచే ఇక్కడ ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తాను అని మంత్రి తెలిపారు . అధికారులు చిన్నచిన్న తప్పిదాలు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పేదవాడి కలలను నిజం చేసే ఈ గృహప్రవేశోత్సవాన్ని ఘనవిజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ... ఆగస్టు 21 మధ్యాహ్నం రెండు గంటలకు చంద్రుగొండకు ముఖ్యమంత్రి చేరుకుంటారని, 2:10 బెండలంపాడు చేరుకుని 2:20 కు లబ్ధిదారుల ఇళ్ల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారని, ఒక్కో ఇంటి వద్ద 15 నిమిషాలపాటు లబ్ధిదారులతో మాట్లాడే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2:50 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 3:00 గంటల నుంచి ప్రజాసభలో పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు.ఈ సందర్భంలో పోలీస్ బందోబస్తు, వీఐపీల ప్రోటోకాల్, ప్రజా రాకపోకల నియంత్రణ వంటి అంశాలపై ఎస్పీ వివరాలు తెలియజేశారు. రెవెన్యూ శాఖ అదనపు కలెక్టర్ మొత్తం సమన్వయం చేపడతారని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే సమీపంలోని 30 కిలోమీటర్ల పరిధిలోని మండలాల నుండి ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాల (%ూా+ం%) సభ్యుల రాకపోకలపై ప్రత్యేక మొబిలైజేషన్ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ప్రధాన శాఖలవారీగా తగిన ఏర్పాట్లు చేయాలని, బాధ్యతలు విభజించినట్లు కలెక్టర్ వివరించారు.రోడ్ల మరమ్మత్తులు, బురద తొలగింపు, పిచ్చి మొక్కల నివారణ, డోజర్ల వినియోగం, స్టోన్ డస్ట్ వేసే పనులు సమయానికి పూర్తిచేయాలని, వర్షాల వలన మళ్లీ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 19వ తేదీ సాయంత్రానికల్లా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, లైటింగ్, తాగునీరు, పార్కింగ్, ప్రజా సౌకర్యాలు, డయాస్ ఏర్పాటు, మీడియా కోసం ప్రత్యేక వేదిక, బారికేడింగ్, భద్రత వంటి అంశాలన్నీ విభాగాలవారీగా సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున ఎక్సైజ్, సిపిఓ, పోలీసు అధికారులు సమగ్రంగా పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ... మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా విచ్చేసి గృహప్రవేశాలలో భాగస్వాములు కావడం గిరిజనుల పట్ల ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనం అని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వలన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు. అధికారులందరూ తమ విధి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం మంత్రి కలెక్టర్, ఎస్పీ శాసన సభ్యులతో కలిసి హెలిపాడ్ మరియు సభా ప్రాంగణం మరియు ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీజీ ఐ డి సి చైర్మన్ మొవ్వ విజయ్ బాబు,అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైన్ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల ఆదరణ పథకం విద్యాచందన, ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, అక్షర కలం/ ప్రతినిధి :

సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు .యూరియా,ఇతర ఎరువుల నియంత్రణ పై ఆయా జిల్లాల వారీగా సమీక్ష సందర్భంగా సూర్యపేట జిల్లా పరిస్థితిని జిల్లా కలెక్టర్ మంత్రికి వివరిస్తూ సూర్యాపేట జిల్లాకు ఇప్పటివరకు 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయిందని, ఈ నెలలో 3800 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, మరో 6,7 రోజుల్లో స్టాకు రావాల్సి ఉందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 4135 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ప్రతిరోజు 600 నుండి 700 మె .టన్నుల వరకు అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు. యూరియా దుర్వినియోగం కాకుండా జిల్లా ఎస్పీతో ఎప్పటికప్పుడు నిఘా ఉంచి పర్యవేక్షణ చేస్తున్నామని, మండల స్థాయిలో మండల వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయి టాస్కోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతిరోజు రైతులకు ఇచ్చే యూరియాను సైతం పాస్ బుక్కుల ఆధారంగా అన్ని పరిశీలించిన తర్వాతే సరఫరా చేస్తున్నామని తెలిపారు.వీడియోకాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ ప్రతిరోజు మండలాల వారిగా యూరియా, ఇతర ఎరువులకు సంబంధించిన నివేదికలు సమర్పించాలని, అలాగే టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలు ఉన్నందున ముందుగా ప్రైవేటు నుండి రైతులు కొనుగోలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రతిరోజు ఆయా మండలాలలో యూరియా లభ్యత, సరఫరా తదితర అంశాలపై వాట్సాప్ గ్రూప్ లో పంపించాలని అన్నారు. యూరియా కొరతను దృష్టిలో ఉంచుకొని రైతులు నానో యూరియాను వాడే విధంగా ప్రోత్సహించాలని, పరిశ్రమలు యూరియాను దుర్వినియోగం చేయకుండా ప్రత్యేకించి నీం కోటెడ్ యూరియా దుర్వినియోగం కాకుండా చూడాలని, ఈ విషయంపై పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. యూరియాతోపాటు, ఇతర ఎరువులు కొంటేనే ఇస్తామనే కొంతమంది ప్రైవేట్ డీలర్లు నిబంధనలు విధించే అవకాశం ఉందని, అలా కాకుండా ఎప్పటికప్పుడు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే యూరియాను అమ్మే విధంగా వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. అన్ని ప్రాథమిక సహకార సంఘాల ద్వారా యూరియా, ఇతర ఎరువుల సరఫరాను తనిఖీ చేసి పర్యవేక్షించాలని అన్నారు. ఎరువుల డీలర్ల అసోసియేషన్లు వారి అసోసియేషన్ పరంగా యూరియా దుర్వినియోగం కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని చెప్పారు. అంతకుముందు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్లు,ఎస్ పి ల తో మాట్లాడుతూ ఈ సంవత్సరం ముందుగానే వర్షాలు ప్రారంభం కావడం, కేంద్రం నుండి యూరియా సకాలంలో రాకపోవడం, అంతర్జాతీయ సమస్యల కారణంగా యూరియాకు కొరత ఏర్పడిందని అన్నారు. జింకు, డీఏపీ వంటి యూరియా ధరలు ఎక్కువగా ఉండటం, యూరియా ధర తక్కువగా ఉండడం వల్ల రైతులు యూరియాను ఎక్కువగా వాడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా, రైతుబంధు తదితర అన్ని సౌకర్యాలను ముందే కల్పించడం జరుగుతున్నదని, యూరియా వల్ల చెడ్డ పేరు రావడానికి వీల్లేదని తెలిపారు. రానున్న 15 రోజులు జిల్లా కలెక్టర్లు యూరియా సరఫరా పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎట్టి పరిస్థితిలో సమస్యలు రాకుండా చూసుకోవాలని, ఉన్న యూరియాను ఎక్కడ అవసరమో అక్కడ సరఫరా చేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని, అంతేకాక రైతులు యూరియాను ఎక్కువ వాడకుండా ఎంత మోతాదులో వాడాలో అవగాహన కల్పించాలని చెప్పారు. ఆగస్టు నెల మొత్తం జిల్లా కలెక్టర్లు పూర్తిగా మనసుపెట్టి పని చేయాలని, ఎట్టి పరిస్థితులలో యూరియా ఇతర అవసరాలకు వాడకూడదని, ప్రత్యేకించి పరిశ్రమలలో యూరియా దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లు ,ఎస్పీ లపై ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రఘునందన్ రావులు మాట్లాడుతూ యూరియా పరిస్థితి పై జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం, ఈ సమయం వరకు లక్ష మెట్రిక్ టన్నుల యూరియాను ఎక్కువగా సరఫరా చేయడం జరిగిందని, జిల్లా, మండల వారీగా ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వారిగా యూరియా ఎంత ఉందో, రాబోయే రోజుల్లో ఎంత అవసరం ఉందో వంటి వివరాలను ఆధారంగా యూరియాను నియంత్రించాలని, పూర్తిగా పంటలపై అవగాహన కలిగి ఉండాలని, సన్నా చిన్న కారు, రైతులకు యూరియా వెళ్లాల్సిన అవసరం ఉందని ,ఎక్కువ మొత్తంలో యూరియా తీసుకున్న వారిపై నిఘా ఉంచాలని, రైతులకు యూరియా వినియోగంపై అవగాహన కల్పించాలని ,యూరియా నియంత్రణలో వ్యవసాయ శాఖతో పాటు, ఇతర శాఖల అధికారుల సహకారాన్ని తీసుకోవాలని, ముందుగా ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియాను రైతులకు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ,ఎప్పటికప్పుడు యూరియాతోపాటు ,ఇతర ఎరువుల వివరాలను రైతులకు తెలియజేయాలని, రానున్న పది రోజుల్లో నాలుగు యూరియా ఎరువుల ఓడలు (షిప్)వచ్చే అవకాశం ఉందని తెలిపారు .సూర్యాపేట జిల్లా నుండి జిల్లా ఎస్పీ కే. నరసింహ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖమేనేజర్ సీతారాం నాయక్ ,తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి.....

## చదువు ద్వారా నే సమాజంలో మార్పు వస్తుంది-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.



**సూర్యాపేట,అక్షర కలం/ ప్రతినిధి :**

సమాజంలోని ప్రతి ఒక్కరు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలు స్ఫూర్తి గా తీసుకని ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథి గా హాజరాయ్యారు.ముందుగా జిల్లా కలెక్టర్ సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూల మాలవేసి నివాళులర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆనాటి మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే కాకుండా ప్రజలలో పోరాట పటిమ పై దశ, దిశ, నిర్దేశం చేస్తూ వారికి న్యాయం చేసేందుకు కృషి చేశారని అన్నారు. సర్వాయి పాపన్న అట్టడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేశారని, కోటలు కట్టించారని, సాగునీటి మీద పోరాటం చేశారని తెలిపారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ సమస్యలపై దృష్టి పెట్టి సమాజంలో వెలుగు నింపాలని, ప్రజలలో ప్రేరణ తీసుకోచ్చి సమాజంలో మార్పులు తీసుకురావాలని , అందుకు చదువు ఒకటే పరిష్కారం అని అన్నారు.చదువు ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని, కొత్త తరానికి ఒక బలమైన జీవితాన్ని ఇవ్వడానికి కృషి చేయాలని కోరారు. వివిధ అభివృద్ధి పనులు, శాఖల వారి పనులు, విద్య ఆరోగ్యం మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని, సర్దార్ సర్వాయి పాపన్న చేసిన మంచి పనులను స్ఫూర్తిగా తీసుకుని పిల్లలకు చెప్పి వారిలో స్ఫూర్తి నింపాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. రాం బాబు, బీసీ సంక్షేమ అధికారి ఎల్. శ్రీనివాస్, షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి దయానంద రాణి, డి ఆర్ డి ఎ పి డి వి.వి. అప్పారావు, డీఈవో అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, సిపిఓ కిషన్, డీఎఫ్ఓ సతీష్, బొర్రా రాములు, గోపా జిల్లా ప్రెసిడెంట్, వెలుగురి గోవిందు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రెసిడెంట్, వెంకన్న గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సెక్రటరీ, డాక్టర్ బంటు కృష్ణ, జర్నలిస్ట్ సంఘం జిల్లా సెక్రెటరీ, తన్నీరు రామ ప్రభు, బీసీ సంక్షేమ శాఖ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, కంచుకోట వెంకట్, పోసల సంఘం ప్రెసిడెంట్, బీసీ సంఘం నాయకులు డా,, రామ్మూర్తి, చలమల నరసింహా, సత్యనారాయణ పిళ్ళై అడ్వకేట్, టీఎన్జీవోస్ జిల్లా సెక్రెటరీ దున్న శ్యామ్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి జిల్లా మహాసభల కరపత్రం విడుదల





**నకిరేకల్ నియోజకవర్గం / అక్షర కలం ( ప్రతినిధి)**

రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో హనుమాన్ భజన బృంద కళాకారుల సమావేశం చిల్ల యాదయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటేపాక శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ కళాకారులను ప్రోత్సహించుట కొరకు ఈ నెల 20 ,21 వ తేదీలలో రామన్నపేట మండల కేంద్రంలో ప్రజానాట్యమండలి మూడవ జిల్లా మహాసభల సందర్భంగా జరిగే జానపద కళాకారుల ప్రదర్శనలో అన్ని రంగాల కళాకారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు ఆవిష్కరించారుఅనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ కళలు ప్రపంచీకరణ నీడలో వస్తున్న వింత పోకడలో గ్రామీణ కళలు అంతరించిపోతున్నాయని మానవ సంబంధాలు కుటుంబ జీవన వ్యవస్థలు తిరోగమనంలో ప్రయాణిస్తున్నాయని ఆటపాటలనే జీవన వృత్తిగా మలుసుకోని వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని పునికిపుచ్చుకొని ముందుకు సాగుతుందన్నారు.

### సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

తెల్లదొరలను నిరంకుశ పాలనను వ్యతిరేకించి , భరతమాతను విముక్తి కలిగించేందుకు తన ప్రాణాలను సైతం అడ్డుపెట్టి పోరాడిన యోధుడు సుభాష్ చంద్రబోస్ 155 వ జయంతి కార్యక్రమాన్ని లో భాగంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి మండలి మండల కార్యదర్శి గంటేపాక శ్రీకృష్ణ , సాయి , యశ్వంత్ వృత్తి సంఘాల నాయకులు వేముల సైదులు , కన్నెబోయిన యాదయ్య భజన కళాకారులు చిల్ల రమేష్ , సైదులు , భాష బోయిన శివకుమార్ , అంకిరెడ్డి యాదయ్య , దుడ్డు రాములు, సత్తయ్య , నరసింహ , లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి , రాంరెడ్డి దామోదర్ రెడ్డిని పరామర్శించిన.తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.....



**హైదరాబాద్, అక్షరకలం/ ప్రతినిధి :**

మాజీ మంత్రి , రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారిని ,తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు , జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో కలిసి, పరామర్శించారు. రాం రెడ్డి దామోదర్ రెడ్డి గారు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ , హాస్పిటల్ లో చికిత్సపొంది , డిశ్చార్జ్ అయ్యారు. వారి కుమారుడు రాం రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారిని ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

## గాజపై జరుగుతున్న మారణ హెూమాన్ని ఆపండి

**నల్లగొండ,అక్షర కలం/ ప్రతినిధి:**




నల్లగొండలో శాంతి ర్యాలీ పెద్దగడియారం సెంటర్లో జరిగిన సభలో మాట్లాడుతున్న కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున. అమెరికన్ సామ్రాజ్యవాదుల చేతుల్లో కీలుబొమ్మగా మారిన ఇజ్రాయిల్ ఇజ్రాయిల్కు వత్తాసుగా గాజాను నిర్మూలించాలని కుట్ర వెంటనే యుద్ధాన్ని ఆపాలి. గాజా ప్రజల్ని కాపాడాలని నల్గొండలో శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. మనిషిని మనిషిని చంపే హక్కు ఎవరికీ ఇవ్వలేదు దుర్మార్గమైన దాడిని ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఖండించండి భారతీయులు ముక్తకంఠంతో యుద్ధం ఆపాలని నినదించాలని కోరారు.



## 65 వ నెంబర్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్

### ట్రాఫిక్ నియంత్రణ చేసిన చిట్యాల పోలీసులు





**చిట్యాల (ఆగస్టు 19) అక్షర కలం ( ప్రతినిధి )**

నల్గొండ జిల్లా చిట్యాల మండలంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జాం అయింది. గత మూడు రోజులుగా సెలవులు రావడంతో హైదరాబాద్ నుండి సొంత ఊర్లకు ప్రయాణమయ్యారు. ఆదివారం రోజున సెలవులు ముగియడంతో పల్లెల్లో ఉన్న ప్రజలు మొత్తం హైదరాబాద్ బాట పట్టారు. ఆదివారం రాత్రి నుండి సోమవారం ఉదయం వరకు రహదారిపై వాహనాలు బారులు తీరాయి. స్థానికంగా చిట్యాల పట్టణంలో మరియు పెద్దకాపర్తి వద్ద జరుగుతున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం కారణంగా కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ జామ్ వల్ల వాహనదారులు ఎంతో ఇబ్బంది పడుతున్నామని, తొందరగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని వాహనదారులు. ట్రాఫిక్ ను క్లియర్ చేసే విధంగా స్థానిక చిట్యాల పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

## పెద్దకాపర్తి గ్రామంలో ఘనంగా ఈదమ్మ బోనాలు.

**చిట్యాల ఆగస్టు 19 / అక్షరం ప్రతినిధి**

నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో శ్రావణ మాస మృగశిర నక్షత్ర సోమవారం రోజున రజక సంఘము ఆధ్వర్యంలో శ్రీ ఈదమ్మ,మడివేలు స్వామి వారికి బోనాల పండుగ ఘనంగా చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో ఆనవాయితీగా వస్తోందని స్వామి అమ్మవార్లకు కోరిన కోర్కెలు తీర్చే వారిగా ఉన్నారని డప్పు చప్పుళ్లతో ఆటలు ఆడుతూ , పాటలు పాడుతూ సరదాగా గ్రామ ప్రజలు బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గుండేపూరి చంద్రయ్య , ఆనగంటి గణేష్ , దూదిగం అంజయ్య , లింగస్వామి , మోహన్ , మల్లేష్ , సాయిలు , తిరుమలేష్ , మహేష్ , అశోక్ , సురేష్. నవీన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థికంగా ఆదుకున్న కాంగ్రెస్ నేత "చల్లా కృష్ణ "

### - భార్గవికి ఘన నివాళి



**- అక్షర కలం /ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం నగరంలోని 59వ డివిజన్ దానవాయిగూడెంకు, చెందిన పడిశాల భార్గవి ఇటీవల కాలంలో అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సలహామేరకు 59వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరులు "చల్లా కృష్ణ " మృతుల కుటుంబాని పరమర్శించారు , వారి మనస్సులో మనోదర్యాని నింపి సోమవారం"దశదిన కార్యక్రమానికి " తమ వంతు సాయంగా చల్లా కృష్ణ 5,000/ రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వారికి ఎల్లప్పుడూ అన్ని వేళల కాంగ్రెస్ పార్టీ తరుపున అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రంలో "చల్లా కృష్ణ" టీమ్ డివిజన్ నాయకులు బంధు మిత్రులు పాల్గొని నివాళులర్పించారు.

## ఎంపీ వద్దిరాజు రాసిన లేఖకు సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రాసిన లేఖకు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు.ఖమ్మం జిల్లా చింతకాని మండలం రామకృష్ణాపురం 107 రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మించాల్సిన అవసరం గురించి ఎంపీ రవిచంద్ర ఈనెల 7వతేదీన సంబంధిత శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు లేఖ రాశారు.ఈ క్రాసింగ్ కారణంగా తమకు ఎదురవుతున్న ఇబ్బందుల గురించి రామకృష్ణాపురంకు చెందిన పలువురు ప్రముఖులు ఇటీవల ఎంపీ రవిచంద్రను కలిసి వినతిపత్రం ఇవ్వగా,ఈ విషయమై ఆయన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు లేఖ రాయడం జరిగింది.దీనికి మంత్రి వెంటనే స్పందించి రవిచంద్రకు లేఖ ద్వారా బదులిచ్చారు. రామకృష్ణాపురం గ్రామ సమీపంలోని 107 లెవల్ క్రాసింగ్ వద్ద అండర్ బ్రిడ్జి (ఆర్వోబీ)నిర్మించాలనే అంశం తన శాఖ పరిశీలనలో ఉందని,అధికారులకు తగు ఆదేశాలివ్వడం జరిగిందని ఎంపీ రవిచంద్రకు రాసిన లేఖలో మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.దీంతో, రామకృష్ణాపురం,దాని పరిసర గ్రామాల ప్రజలు తమ సంతోషం వ్యక్తం చేస్తూ ఎంపీ వద్దిరాజుకు హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు.



# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చూపిన బాటలోనే తెలంగాణ





**సూర్యాపేట, అక్షర కలం/ ప్రతినిధి:**

సామాజిక న్యాయం వైపు అడుగులు వేస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.హుజూర్ నగర్ డివిజన్ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల ఆధ్వర్యంలో డివిజన్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన బి ఆర్ అంబేద్కర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం రాసిన వ్యక్తి, సామాజిక న్యాయం కోసం కృషి చేసిన గొప్ప సంస్కర్త బి ఆర్ అంబేద్కర్ విగ్రహం నాతో ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. విద్యుత్ శాఖ ద్వారా 24 గంటలు వ్యవసాయానికి ఉచిత కరెంట్, గృహ అవసరాలకి 200 యూనిట్ల ఉచిత కరెంట్ అందించేందుకు టి జి ట్రాన్స్ కో, జెన్ కో, విద్యుత్ శాఖ డిస్కమ్ ఉద్యోగులు ఎంతగానో కృషి చేస్తున్నారని వారందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ ఫ్రాంక్లిన్, డి ఈ వెంకట కృష్ణయ్య, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విజ్ డమ్ స్కూల్ విద్యార్థులు



**అక్షర కలం**

ఇంటర్నేషనల్ స్కూల్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో వరంగల్ ఓ సిటీ గ్రౌండ్ లో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో విజ్ డమ్ విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ తెలిపారు. ఈ సందర్భంగా జావేద్ మాట్లాడుతూ ఆగస్ట్ 20,21 న గురుకుల విద్యాపీట్ హై స్కూల్ ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లాలో జరిగే పోటీలలో పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని ఎ. చందన, 9వ తరగతికి చెందిన బి. రాంప్రసాద్ పాల్గొంటారని, రాష్ట్రస్థాయిలో ప్రతిభను కనబరచి జాతీయ స్థాయిలో రాణించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభను కనబరచిన విద్యార్థులను డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ ఇంచార్జి నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపల్ ఫహీం సుల్తాన, కోచ్ రాజేష్, మధు, ప్రశాంత్ కుమార్, రియాజ్ లతో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# అందరికీ అనుకూలంగా ఆర్థోపెడిక్ వైద్యం

## నిరంతరం యువ వైద్యులతో ఆర్థోపెడిక్ సేవలు

## పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: నగరంలో అన్ని వర్గాల పేద ప్రజలకు ఆర్థోపెడిక్ టీ ఆర్ ఆర్ అత్యవసర ఆర్థోపెడిక్ మల్టీ హాస్పిటల్ అందుబాటులో తెచ్చారు.. యువ ఎముకల వైద్య నిపుణులు తోట లక్ష్మణ్ కుమార్ పర్యవేక్షణలో అందుబాటులో తెచ్చారు. నేటి రోజుల్లో ఎంతో ప్రాముఖ్యత గల ఆర్థోపెడిక్ వైద్యం అందించాలని దృఢ సంకల్పంతో ఇటీవలే యువ వైద్యుల బృందంతో మన ఖమ్మం నగరంలో నూతనంగా ఏర్పాటు చేశారు. అన్ని వర్గాల పేద ప్రజలకు అందుబాటులో అతి తక్కువ ఖర్చుతో మెరుగైన ఆర్థోపెడిక్ వైద్యం అందిస్తూ ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీ తదితర వైద్య పథకాలు అమలు చేస్తూ అందరికీ సకల సదుపాయాలు అందిస్తూ మెరుగైన చికిత్స అందిస్తున్నారు. నిరంతరం ప్రజలకు ఆర్థోపెడిక్ వైద్యం అందించి ఎంతో మంది పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందిస్తున్న టీ ఆర్ ఆర్ వైద్య బృందాన్ని ప్రజలందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.




# నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి సాగు నీరు అందించి సస్యాశ్యామలం చేస్తాం





## రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.....

**సూర్యాపేట, అక్షర కలం/ ప్రతినిధి :**

సోమవారం ఆయన హుజూర్ నగర్ పట్టణంలో 7.99 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న హుజూర్ నగర్ నీటిపారుదల శాఖ సమీకృత డివిజన్ కార్యాలయ -3 భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యాప్తంగా ఇరిగేషన్ శాఖ లో సంస్కరణలు తెచ్చామని, ఇందులో భాగంగా గతంలో ఎప్పుడూ లేనివిధంగా 1100 మంది ఏ ఈ లను, 1800 మంది లష్కర్లను నియమించడం జరిగిందనితెలిపారు. ఇలా ఇరిగేషన్ శాఖలో నమూనా మార్పులు తెచ్చి రైతులకి మెరుగైన సేవలు చేయటం జరుగుతున్నదని తెలిపారు. నీటిపారుదల డివిజన్ పునర్వ్యవస్థీకరణ సమయంలో నీటిపారుదల డివిజన్ నం. 3 పరిధిలో ఉన్న ఇరిగేషన్ సబ్ డివిజన్ నం. 2, 3 %ు% 4 సబ్ డివిజన్ ల కార్యాలయాలు కలిపి హుజూర్ నగర్ ప్రధాన కార్యాలయంగా ఏర్పడ్డాయని, పైన పేర్కొన్న సబ్ డివిజన్ ల కార్యాలయంతో పాటు, డివిజన్ కార్యాలయం జనవరి-2021 నుండి అద్దె ప్రాతిపదికన ప్రైవేట్ భవనాల్లో పనిచేస్తున్నాయని తెలిపారు. నీటిపారుదల సర్కిల్, కోదాడ నియోజక వర్గ పరిధిలోని 2,29,961 ఎకరాలు , హుజూర్ నగర్ నియోజకవర్గంలోని 1,50,181 ఎకరాల ఆయకట్టుతో కూడిన నాగార్జున సాగర్ గ్రావిటీ కాలువలు మరియు ఎత్తి పోతల పథకాల నీటిపారుదల సౌకర్యాలను ఈ కార్యాలయం చూసుకుంటుందని, అలాగే కోదాడ సర్కిల్ పరిధిలోని 258 ట్యాంకులలో 149 ట్యాంకులను కూడా చూసుకుంటుందని తెలిపారు. 7.99 కోట్లతో డివిజన్ కార్యాలయ్యాన్ని %+%ం2 పద్ధతిలో, 21900 చదరపు అడుగులలో నిర్మించటం జరుగుతుందని 6 నెలలో నిర్మాణం పూర్తి చేసి మౌళిక వసతులు కల్పించటం జరుగుతుందని అన్నారు. పాలకీడు మండలం గుండెబోయిన గూడెంలో కృష్ణ నదిపై జవహర్ జానపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గుండెబోయిన గూడెం, జానపాడు, అలింగాపురం, బొత్తలపాలెం, కోమటికుంట, గుండ్లపహాడ్, మీగడం పాడు తండా, చెరువు తండా, రాఘవాపురం, యల్లాపురం, సజ్జాపురం, పాలకీడు నాగిరెడ్డిగూడెం పరిధిలో, 10,000 ఎకరాలకి సాగు నీరు అందించటం జరిగితుందని అన్నారు. పాలకీడు మండలంలో బెట్టే తండా గ్రామం వద్ద బెట్టేతండా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 33.83 కోట్లతో బెట్టే తండా, పాడే తండా, సజ్జాపురం గ్రామాల పరిధిలోని 2041ఎకరాలకి సాగు నీరు అందింస్తామని అలాగే 10.23 కోట్లతో చెక్ డ్యామ్ నిర్మిస్తున్నామని అన్నారు.చింతలపాలెం మండలం నక్కగూడెం వద్ద నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించటం ద్వారా 37.70 కోట్లతో కిష్టాపురం, చింత్రియాల, నక్కగూడెం పరిధిలో 3200 ఎకరాలకి అందిస్తామని అన్నారు. చింతలపాలెం మండలం బుగ్గమాధారంవద్ద పులిచింతల ప్రాజెక్టు లో విద్యుత్ తయారు చేసి వృధాగా సముద్రంలో కలిసే నీరు ద్వారా చింతలపాలెం మేళ్లచెర్వు, కోదాడ, చిలుకూరు, హుజూర్ నగర్ మండలాల పరిధిలోని గ్రామాలలో 14,100 ఎకరాలకి సాగు నీరు అందించేందుకు 394.10 కోట్లతో రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ని నిర్మిస్తున్నామని అన్నారు.అతి తక్కువ ఖర్చుతో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు లు నిర్మించి ఎక్కువ ఆయకట్టుకి సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని, త్వరలో ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు పూర్తి అవుతాయని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ శ్రీనివాసులు,ఇరిగేషన్ ఎస్ ఈ నాగభూషణ్ రావు,ఈఈ రామ కిషోర్,సత్యనారాయణ, తహసీల్దార్ నాగార్జునరెడ్డి,ఏ ఈ లు,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి

## నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి...

**హుజూర్నగర్, అక్షర కలం/ ప్రతినిధి :**

సోమవారం ఆయనహుజూర్నగర్ ప్రాంతీయ ఆసుపత్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు .మూడు కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఓపి బ్లాక్ నూతన విభాగం, ధోబిఘాట్, పార్కింగ్ షెడ్లకు శంకుస్థాపన చేశారు. కోటి 25 లక్షల రూపాయల




వ్యయంతో ఆస్పత్రిలో నిర్మించిన డయాలసిస్ రక్త నిధి కేంద్రాలను ప్రారంభించారు. అంతేకాక మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్



మిషన్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గ లోని నిరుపేద ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాల ప్రజలకు విలువైన వైద్య సౌకర్యాలను ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ధనవంతుడు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకుంటాడని, నిరుపేదలకు ప్రభుత్వం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం తమ బాధ్యతని తెలిపారు. హుజూర్నగర్ ఆసుపత్రి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.గతంలో హుజూర్నగర్లో కేవలం చిన్న ఆసుపత్రి మాత్రమే ఉండిందని, తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలోనే మాజీ ముఖ్యమంత్రి రోశయ్యతో మాట్లాడి 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేయించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో , వైద్య సదుపాయాల మెరుగునకు తాను తపస్సులా యజ్ఞం చేస్తున్నానని చెప్పారు. అంతేకాక నియోజకవర్గంలో విద్య ,వైద్యం, తాగునీరు, సాగునీరు, విద్యుత్, రహదారుల లో ప్రగతి సాధిస్తున్నామని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఏడున్నర కోట్ల రూపాయలతో జూనియర్ కళాశాల భవనాన్ని ,నాలుగున్నర కోట్లతో డిగ్రీ కళాశాల భవనాలు మంజూరు కాగా నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. గుట్ట వద్ద 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించామని, నియోజకవర్గంలో నూతన రహదారులను మంజూరు చేయించామని, కృష్ణ, మూసి నదులపై కొత్త లిఫ్టులను మంజూరు తో పాటు, పాత వాటిని పటిష్టం చేస్తున్నామని ఈ పనులన్నీ కొనసాగుతున్నాయని తెలిపారు. మెరుగైన విద్యుత్ కోసం కొత్త సబ్ స్టేషన్ ల మంజూరుతో పాటు, పాత వాటిని పటిష్టం చేస్తున్నామని చెప్పారు. నియోజకవర్గానికి ఐటీఐ తోపాటు, అడ్వాన్సుడ్ టెక్నాలజీ కేంద్రాన్ని మంజూరు చేయించామని, నాలుగు కోట్ల రూపాయలతో కొత్త బస్టాండును మంజూరు చేయించానని తెలిపారు. గరిడేపల్లిలో 250 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేయించామని, మిట్టపల్లి, జాన్ పహాడ్ పుణ్యక్షేత్రాలకు పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. 50 లక్షల రూపాయలతో గుట్ట వద్ద క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ మంజూరు చేయడం జరిగిందని, అలాగే గరిడేపల్లిలో సైతం మంజూరు చేయించామని, గుట్ట వద్దకు రహదారి నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేశామన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ గా నిల్పానాలన్నది తన తపనని చెప్పారు. నియోజకవర్గ ప్రజల జీవితాలలో వెలుగులను నింపి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. మంత్రి వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డిఎంహెచ్ ఓ జయ మనోహరి, ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ ప్రవీణ్ , గైనకాలజిస్ట్ వనజ, ఆస్పత్రి వైద్యులు ,సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955